# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



మంగళవారం 24, జూన్ 2025 | 16 పేజీలు






## రైతు సదస్సు వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

కలెక్టర్ జితేష్ వి. పాటిల్

8వ పేజీలో...





# మీ కథ.. చాలా ఉంది

## దొంగ పామాయిల్ మొక్కల సంగతి తేలుస్తాం

2 లో..

- మొత్తం డాటా మాకు సమర్పించండి
- ఆయిల్‌ఫెడ్‌పై ఎస్‌టి కమీషన్ తీవ్ర ఆగ్రహం
- గిరిజన రైతు ఫిర్యాదుతో సమగ్ర విచారణ
- సీడ్‌లింగ్స్ నాణ్యతపై అధికారిక భరోసా అనివార్యం
- ఉన్నతాధికారులకు ఘాటైన నోటీస్‌లు
- రసవత్తరంగా సాగిన విచారణ
- 64మంది బాధిత రైతు తోటలను పరిశీలించాలని ఆదేశం

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్‌పాం సాగుకి కంటకంగా తయారైన నపుంసక మొక్కల వ్యవహారం అనేక మలుపులు తిరుగుతూ సోమవారం నాటికి కీలక దశకు చేరింది. దమ్మపేట కు చెందిన గిరిజన రైతు ప్రముఖులు కారం శ్రీరాములు., ఈయనతోబాటు తెలంగాణా ఆయిల్‌పాం అశ్వారావుపేట జోన్ గ్రోయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుంబూరు మహేశ్వరరెడ్డిలు జాతీయ ఎస్‌టి కమీషన్ సభ్యులు జటోత్ హుస్సేన్‌నాయక్ కి ఈ అంశంపై పలుమార్లు ఫిర్యాదు చేసిన క్రమంలో సోమవారం హైద్రాబాద్‌లో ఉన్నతస్థాయి విచారణ జరిగింది. దీనికి ముందుగా ఫైల్‌నెంబర్: ఎన్‌సిఎస్‌టి/డిఇవి.. 4837/టిఎస్/ 410/2025. ఆర్‌ఓ.బిహెచ్‌యువి (ఆర్‌యు.3)తేది: 18.06.2025 ద్వారా జాతీయ ఎస్‌టికమీషన్ వారు తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ

# దుప్పి మాంసం @ రూ.2లక్షలు

## ఆరు నెలలుగా కొనసాగుతున్న విచారణ.?

**లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త:**

దుప్పిమాంసం విక్రయిస్తున్న వ్యక్తి, కొనుగోలు చేసి వ్యక్తి వద్ద నుంచి ముక్కుపిండి మరీ అక్షరాలా రెండు లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు దావానంలా వ్యాపించాయి...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం బంగారు చెలక ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఈ ఏడాది జనవరి నెలలో మరో వ్యక్తికి దుప్పి మాంసం

2వ పేజీలో...

ఇది నిన్న మొన్ననో... లేదా వారం పదిహేనురోజుల క్రితమే... లేదంటే నెల రోజుల కిందట జరిగిన సంఘటన అయితే ఏమైనా అనుకోవచ్చు కానీ... ఈ సంఘటన జరిగిన అక్షరాలా ఆరు నెలలు అవుతోంది.. దుప్పిమాంసం విక్రయిస్తున్న కేసులో సదరు వ్యక్తుల నుంచి అటవీ అధికారులు రూ.2 లక్షలు వసూలు చేశారనే విషయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈ ఏడాది జనవరి నెలలో ఈ సంఘటన జరిగితే గత ఆరు నెలలుగా అధికారులు దీనిపై విచారణ జరపడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే జిల్లా అధికారిని అడిగితే అసలు ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదులు అందలేదని చెప్పడం మరింత ఆశ్చర్యాన్ని కలిగి స్తుంది.. ఇందులో అసలు దోషులు ఎవరని ఆలోచిస్తే... మొత్తం కథ నడిపించి దానిని అంతటితోనే ముగించింది కిందిస్థాయి అటవీ అధికారులు, సిబ్బంది అని చెప్పక తప్పడం లేదు.



- రూ.2 లక్షలు చేతుల మారినట్లు సమాచారం
- కిందిస్థాయి అధికారులే అసలు సూత్రధారులు
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- చర్చనీయాంశంగా మారిన సంఘటన...
- కొనసాగుతున్న విచారణ : డీఎఫ్‌వో



# సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

16 లో..

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ■ హాట్ స్పాట్‌లలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు

## ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

8వ పేజీలో...




## మీ కథ చాలా ఉంది

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రిన్సిపల్ కార్యదర్శి, ఎండి ఆయిల్‌ఫెడ్, డైరెక్టర్ హార్టికల్చర్ లకు సిట్టింగ్ నోటీస్‌లు పంపారు. ఆయిల్‌పాం సీడ్‌లింగ్స్ దిగుమతిలో అక్రమాలు చోటుచేసుకున్నాయని, దరిమిలా కల్తీలు వచ్చిపడి సగటు రైతు వెన్నులో బాకులు దిగుతున్నాయంటూ కారం శ్రీరాములు అనే గిరిజన రైతు ఫిర్యాదు చేశారని, అందువల్ల 23.06.2025 తేదీన హైద్రాబాద్‌లోని దిల్‌ఖుష్ అతిథిగృహంలో జరుగబోయే విచారణకు విధిగా హాజరు కావాలని ఆ నోటీస్‌లో పేర్కొన్నారు. ఈ అంశానికి సంబంధించి సమగ్ర సమాచారాన్ని పట్టుకురావాలని, లేకపోతే అండర్‌క్లాజ్(8) (ఆర్టికల్ ఆఫ్‌కాన్సిట్యూషన్ ఆఫ్ ఇండియా) ద్వారా మీపై సివిల్‌కోర్టుల్లో చర్యలు తీసుకోవడం జరుగుతుందని కూడా కమీషన్ ఘాటైన పదాలు వాడటం విశేషం. 2గంటలకు పైగా సాగిన సుదీర్ఘ విచారణ ఇలా సాగింది.

**నర్సరీల నిర్వహణ కంపెనీలు చూస్తాయి : హార్టికల్చర్ కమీషనర్**

విచారణ మొదలుకాగానే ఎస్‌టి కమీషన్ ప్రతినిధి జటోత్ నాయక్ హార్టికల్చర్ కమీషనర్ యస్మిన్‌బాషాని ఉద్దేశిస్తూ..“కల్తీ పామాయిల్ అంట్ల వివాదంలో మీ మీద ఫిర్యాదులున్నాయి. దానికి మీ సమాధానం ?” అంటూ ప్రశ్నించాగానే ఆమె ఇలా వివరించినట్లు సమాచారం. “సీడ్‌లింగ్స్ విదేశాలనుంచి వస్తాయి. ఇందుకు ఎగ్జిమ్ కమిటీ అనుమతులు వగైరా ఉంటాయి. మన ఓఈఆర్ అత్యధికంగా 19.42 శాతం వస్తున్నది. ప్రైవేటు కంపెనీల్లో 16శాతం రికవరీ కనాకష్టంగా ఉండటంతో మన ఫెడరేషన్ ఆదర్శంగా ఉన్నది. మొక్కల్లో కల్తీలుంటే ఇంతపెద్దఎత్తున ఉత్పత్తి ఎలా సాధ్యమవుతుంది. రేగళ్ళపాడు నర్సరీలోని 3లక్షల తంబా కన్సయిన్‌మెంట్‌లో ఇప్పటికి 80వేలు కల్లింగ్ వచ్చాయి. తత్తిమా వాటిని కేవలం అలంకారం కోసమే ఉంచాము. ఎందుకంటే సప్లయిర్‌నుంచి మనకు రూ.1.30కోట్ల నష్టపరిహారం రావాల్సి ఉన్నది. ఇతర నర్సరీల్లో మూడేళ్ళపాడు పెరిగిన మొక్కలను కూడా రైతులు తీసుకువెళ్లి తమ పొలాల్లో నాటుకోవచ్చు. ఇందులో సాంకేతిక అవరోధాలేవీ రావు.” ఇదీ హార్టికల్చర్ కమీషనర్ యాస్మిన్‌బాషా వాదన.

**ఫిర్యాదుదారుల ఖండన**

ఉద్యానవన కమీషనర్ వాదనను ఫిర్యాదుదారులైన కారం శ్రీరాములు, తుంబూరు మహేశ్వరరెడ్డిలు ఖండించారు. నర్సరీలు నిర్వహణ చాలా లోపభూయిష్టంగా ఉన్నదని, ఎక్కడా ఇండియన్ ఆయిల్‌పాం రీసెర్చ్ వారి ప్రమాణాలకు అనుగుణంగా పెంపకం జరగడంలేదని వీరు ఆరోపించారు. ఎస్‌ఓపి నిబంధనల ప్రకారం ఎక్కడైనా నడుచుకుంటున్నారా అని నిలదీశారు. ఒక్కో బ్యాచ్‌నుంచి గరిష్ఠంగా 20 సీడ్‌లింగ్స్‌ని ఐఓపిఆర్ వారికి జెన్‌ప్లాజమ్ పరీక్షకు పంపాలి కదా, మరి ఏ బ్యాచ్‌నుంచి మీరు ఈ నిబంధన పాటించారంటూ నిలదీశారు. అంతే కాకుండా ప్రత్యేకించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఫ్యాక్టరీల్లో రికవరీలను గణనీయంగా దెబ్బతీసే దీర్ఘకాలిక కుట్ర రచింపబడిందని, ఫెడరేషన్‌లో పనిచేసే వారే కొందరు తిన్నఇంటికి నిప్పుపెట్టడానికి సాగించిన కుయత్నఫలితమే “ఆఫ్‌టైప్‌ప్లాంట్స్” దుర్మార్గమని కూడా వీరు తీవ్రస్థాయిలో ఆరోపణ చేశారు. 75:75 నిష్పత్తిలో నర్సరీలో మొక్కల్ని ఉంచాలని, ఐతే స్పేస్ చాలనందున సింగిల్‌రోతో పనికానిచ్చేయాలంటూ ఓ నర్సరీ నిర్వహణ సమావేశంలో తయారైన మినిట్స్ మావద్ద ఉన్నాయని, దీనివల్ల ఎంత నష్టంవస్తుందో ఇందుకు కారకులెవరో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. నర్సరీలో మూడేళ్ళు నిండిన మొక్కలను నాటుకుంటే ఇబ్బంది ఉండదని కమీషనర్ అంటున్నారని, మరి ఆమేరకు ఏదైనా అధికారిక బరోసా రైటింగ్‌లో ఇస్తారా అని అడగ్గా.,అది ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయమని యాస్మిన్ సమాధానం చెప్పారు. 8టన్నుల అత్యధిక దిగుబడి వస్తున్నదంటూ ఫెడరేషన్ ఉద్యోగి ప్రవీణ్‌రెడ్డి చెబుతున్నారని, మరి ఇదే హార్టికల్చర్ వారి బ్రోచర్లో “ఏడవ ఏట రైతులు ఎకరాకు 12టన్నుల తీయండని, తద్వారా రూ.1.80లక్షల ఆదాయం వస్తుందంటూ” ఉదరగొట్టారు కదా, మరిప్పుడేంటి..8టన్నులే అంటున్నారు అంటూ వీరు నిలబెట్టడంతో కంటిచూపే మిగిలినట్లు బయటికి సమాచారం వచ్చింది. ఇలా ఇరు వర్గాలూ ఎవరి వాదన వారు కమీషన్ ముందు వినిపించినట్లు తెలిసింది.

**ఆఫ్‌టైప్ ప్లాంట్ల వ్యవహారంపై వివరాలివ్వండి : కమీషన్**

ఇరువర్గాల వాదనను విన్న కమీషన్ మాత్రం ఫెడరేషన్ పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. సభ్యులు జటోత్‌హేస్సేన్ మాట్లాడుతూ ఇంతటితో మీ కథ ఐపోలేదని, ఈనెలాఖరులోపుగా అసలు ఈ సీడ్‌లింగ్స్‌కి సంబంధించి సమగ్ర వివరాలు తనకు అందించాలని అన్నారు.

64మంది బాధిత రైతులను ఆదుకోవాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో సిఎస్‌ఆర్ ఫండ్స్ ఖర్చుచేయాల్సింది పోయి..ఎక్కడో వనపర్తిలో ఎలా వినియోగిస్తారని ప్రశ్నించారు. గిరిజన రైతులకు ఎక్కడ అన్యాయం జరిగినా కేంద్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ విచారణలో ఆయిల్‌ఫెడ్ ఎండి శంకరయ్య, ఓఎస్‌డి అడపా కిరణ్‌కుమార్, రైతులనుంచి చెలికాని వెంకట్, కొండ్రు మురళి, మడివి బాలరాజులు పాల్గొన్నారు.

## దుప్పి మాంసం ఖరీదు రూ.2 లక్షలు...

**(మొదటి పేజీ తరువాయి..)**

విక్రయించారు. అయితే ఆ ప్రాంతానికి చెందిన అటవీ అధికారులు, ఓ అదికారి భర్త ఈ ముగ్గురు కలిసి అక్కడికి చేరుకొని ఆ మాంసం పట్టుకున్నారు. అయితే ఆ మాంసాన్ని ల్యాబ్‌కు పంపించి టెస్టింగ్ చేయించాలని, అయితే రిపోర్టు రాగానే మీ మీద కేసు అవుతుందని వారిని భయ భ్రాంతులకు గురి చేశారు. అటవీ జంతువులను వేటాడే కేసులో ఖచ్చితంగా శిక్ష గట్టిగానే ఉంటుందని వారిని భయపెట్టించారు. వారు కాళ్లా వేళ్లా పడటంతో తమకు రూ.2 లక్షలు ఇస్తే కేసు క్లోజ్ చేస్తామని బేరమాడారు. అయితే సదరు వ్యక్తులు భయపడి వారు అడిగినంత డబ్బులను ఇచ్చుకున్నారు. దీంతో సదరు బీట్ పరిధిలోని అటవీ అధికారులు ఈ కేసును కిందిస్థాయిలోనే క్లోజ్ చేశారు. అయితే మాంసాన్ని టెస్టింగ్‌కు పంపించామని, రిపోర్టు రావడానికి రెండు మూడు నెలలు పడుతుందని, తర్వాత కేసు అవుతుందని చెప్పి కింది స్థాయిలోనే ఈ కేసును ఆపివేశారు. అయితే ఈ విషయాన్ని ప్రజలు మర్చిపోతారని అనుకున్నారు కానీ ఇంకా ఈ విషయంపై చర్చ జరుగుతూనే ఉంది. ఈ కేసును ఉన్నతస్థాయి అధికారుల వరకు పోనీయకుండా కింది స్థాయిలోనే ఆపినట్లు తెలుస్తోంది. అసలు దోషులు ఎవరంటే తెచ్చిన వాళ్లు కాదు, తిన్నవాళ్లు కాదు... అటవీ సిబ్బందే దొంగలు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. మాంసం విక్రయించిన వ్యక్తి, కొనుగోలు చేసిన వ్యక్తుల పేర్లు కూడా బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. ఈ విషయంమై జిల్లా అటవీ అధికారి పరిశీలన చేసి దుప్పిమాంసం కేసులో రూ.2 లక్షలు లంచం తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

**ఈ విషయమై జిల్లా అటవీ అధికారి కిష్టాగౌడ్‌ని వివరణ కోరగా...**

ఈ సంఘటనపై విచారణ జరుగుతోంది. దీనిపై ఎవరూ ఫిర్యాదు కూడా చేయలేదు. జిల్లా టాస్క్‌ఫోర్స్ టీం విచారణ చేస్తోంది. లంచం తీసుకున్న సంఘటన గురించి ఎలాంటి సమాచారం లేదు. అన్ని విషయాలు పరిశీలన చేస్తాం. పూర్తి ఆధారాలు బయట పడాల్సి ఉంది. తీసుకున్న మాట వాస్తవమే అయితే దానికి సంబంధించి ఆధారాలు లేకుండా ఏం చేయలేం. అసలు ఈ విషయంపై ఎలాంటి కేసు కాలేదని చెప్పారు. దీనిపై ఇంకా విచారణ కొనసాగుతూనే ఉంది. డబ్బులు తీసుకున్నట్లు నిర్ధారణ అయితే చర్యలు తప్పకుండా తీసుకుంటాం.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కారమయ్యేలా చూడాలి

**మున్సిపల్ కమిషనర్**

**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 23 ప్రభుతవార్త**

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి దరఖాస్తులుదారుల సమస్యలు ఏంటో అడిగి తెలుసుకుని వారు ఎక్కడెక్కడ నుంచి వచ్చారు అనే వివరాలను కనుక్కొని ఆ సమస్యలను సంబంధిత అధికారులకు అప్పగించారు.కే సుజాత బురాన్పురం నుంచి పాత కాలువ డ్యామేజీ అయ్యి నీరు పోవడానికి ఇబ్బందిగా ఉంది కాలువను మరమ్మత్తులు చేయాలని అర్జీ ఇవ్వగా ఆ అర్జీని సంబంధిత తిని కి అందజేసి ఆ సమస్యను పరిష్కరించాలని అన్నారు.బి రెడ్డి వెంకట్ రెడ్డి పుట్టకోట లో తమ ఇంటికి రెండు అసెస్మెంట్లు నెంబర్లు నుంచి వాటర్ పన్ను వస్తున్నది అందువల్ల ఒక అసెస్మెంట్ రద్దుచేసి ఆయనకి పన్ను రద్దు చేయాలని అర్జీ ఇవ్వగా సంబంధిత తిని కి అందజేసి ఆ సమస్య ఏంటో చూడాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన టౌన్ కంప్లైంట్ అన్నిటిని సంబంధిత సెక్షన్ హెచ్వోడిస్‌కి అందజేసి ఆ సమస్యలన్నీ త్వరగా పరిష్కా రమయ్యేలా చర్యలు చేపట్టాలని చెప్పి తిలీది,నిని,తిదిశ, శీశీ, లతో మాట్లాడుతూ మీకు ఇచ్చినటువంటి అర్జీలను సాధ్యమైనంత వరకు ఈరోజు పరిష్కారమయ్యే వాటిని ఈరోజే పరిష్కరించాలని మిగతా కంప్లైంట్స్ అన్నిటిని కూడా వారంలో పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

రైతు భరోసా నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసి రైతు మన్నలను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కాంగ్రెస్ పక్షాన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాడ దుర్గాప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేసింది.. అంటే ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించింది అన్నారు. రైతుల ముఖాల్లో ఆనందం చూసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, శ్రీమతి సోనియా గాంధీ, లోక్ సభ పక్షనేత శ్ రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ర్రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి , మంత్రులు తుమ్మల పొంగులేటికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రైవేటు విద్యా వ్యాపారులతో కుమ్మక్కైన విద్యాశాఖ అధికారులు

**జిల్లా కలెక్టర్‌కి పి డి ఎస్ యూ వినతి**

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 23, ప్రభాతవార్త**



కార్పోరేట్,ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి, అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విద్యాసంస్థల లో మౌలిక వసతులు కల్పించాలని పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యూ ఖమ్మం జిల్లాప్రధాన కార్యదర్శి వంగూరి. వెంకటేష్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ఫ్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుడ్డి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. జిల్లా లో ప్రైవేట్, కార్పొ రేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ, నిబంధన లను ఉల్లంఘిస్తు అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా అనేక బ్రాంచీల పేరిట పుట్టుకొస్తున్నాయని అన్నారు. ఈ టెక్నో, ఐఐటి, ఒలింపియాడ్ లాంటి తదితర పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని అన్నారు. టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, టై, షూ పాఠశాలలోనే అమ్ముతూ మరో విధంగా దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు.కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిరక్ష్యంల్ల వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిరక్ష్యాన్లికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వా నిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పిడి ఎస్ యూ ఖమ్మం జిల్లా నాయకులు యశ్వంత్, ప్రసాద్, అశోక్, వేణు, గోపి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్జరీ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

## - ఫోర్జరీ సంతకంతో 3.11 ఎకరాల భూమిని

## కాజేయాలని చూసిన మిడకంటి రాజశేఖర్ రెడ్డి

**కూసుమంచి, జూన్ 23, (ప్రభాతవార్త) :**

మండలంలోని జక్కేపల్లి గ్రామంలోని 3.11 ఎకరాల భూమిని ఫోర్జరీ సంతకంతో కాజేయాలని చూసిన ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన మిడకంటి రాజశేఖర్ రెడ్డిపై కూసుమంచి పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితులు తెలిపిన ప్రకారం వివరాలు..కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన మిడకంటి దమయంతికి 50 సంవత్సరాల క్రితం ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన మిడకండి అబ్బిరెడ్డితో వివాహమైంది. వివాహ సమయంలో దమయంతికి తన తల్లిదండ్రులు పసుపు కుంకుమ కింద కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 718/ ఆ1 , 946, 950/ఉ, 950/ఈ లలో 3.11 ఎకరాల భూమిని రాసిచ్చారు. దమయంతి దంపతులకు పిల్లలు లేకపోవడంతో ఆమె మరిది మిడకంటి ప్రతాపరెడ్డి





రెండవ కుమారుడైన గొల్లగూడెం గ్రామానికి చెందిన మిడకంటి రాజశేఖర్ రెడ్డి అట్టి భూమిని కాజేయాలని దుర్బుద్ధితో అట్టి భూమిని 2022లోనే కొనుగోలు చేసినట్లు నకిలీ దస్తావేజులు తయారు చేయించినాడు. ఆ దస్తావేజులలో చూపబడిన లావాదేవీలతో నాకు ఎటువంటి సంబంధం లేదని, నా సంతకాన్ని ఫోర్జరీ చేసి నా భూమిని కాజేయాలని కుట్రతో మిడకంటి రాజశేఖర్ రెడ్డి కుట్రపూరితంగా నకిలీ దస్తావేజు తయారు చేయించాడని దమయంతి కూసుమంచి పోలీసులకు రాజశేఖర్ రెడ్డిపై ఫిర్యాదు చేసింది. ఇట్టి ఫిర్యాదుతో రాజశేఖర్ రెడ్డిపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని వారు తెలిపారు.

# ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**కొత్తగూడెం, జూన్ 23 - ప్రభాతవార్త:**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

1. పాల్వంచకు చెందిన మడిపల్లి నందిని తాను మూగ, చెవులు కూడా వినపడవు అని, తాను పదో తరగతి వరకు చదువుకున్నానని, నిరుపేద అయిన తనకు సొంత ఇల్లు లేదని, కుటుంబ పోషణ కోసం ఏదైనా ప్రభుత్వ ఆఫీసులో చిన్నపాటి ఉద్యోగం కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పనా అధికారికి ఎండార్స్ చేశారు.

2. పాల్వంచ మండలం రంగాపురం గ్రామానికి చెందిన బానోతు ఉపేందర్ తమది నిరుపేద కుటుంబమని, తమ కుమారుడికి గురుకులంలో సీటు కోసం టీ జి సెట్ పరీక్ష రాయాలని తెలియదని తమకు దగ్గరలో ఉన్న భద్రాచలం బీసీ గురుకుల వసతి గృహంలో ఆరో తరగతి అడ్మిషన్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా వెనుకబడిన తరగతుల అధికారికి ఎండార్స్ చేశారు.

3. బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన దుర్గాల వెంకటేశ్వర్లు గ్రామంలో చిన్న తరహా పరిశ్రమలో సుమారు 1000 మంది కార్మికులు నివసిస్తున్నారని, వారి అవసరాలు తీర్చడం కోసం లక్ష్మీపురం గ్రామంలో సంత నిర్వహణకు పంచాయతీ వారు అనుమతి ఇచ్చారని, బూర్గంపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పోలీసు శాఖ పర్యవేక్షణ కొరకు దరఖాస్తు చేసిన సదరు పోలీసు శాఖ అధికారులు స్థల పరిశీలన చేయడం లేదని అనేకసార్లు లక్ష్మీపురం సంత అనుమతి కోసం పోలీసు శాఖ వారిని సంప్రదించటం జరిగిందని కావున సమస్యను పరిష్కరించి పోలీసు వారు స్థలం పరిశీలన జరిపి సంత పెట్టుకొనుటకు అనుమతించే విధంగా చర్యలు చేపట్టగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఓ ఎస్ డి కి ఎండార్స్ చేశారు.

4. అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీ బి. జి



కొత్తూరు గ్రామానికి చెందిన మల్రి కృష్ణారెడ్డి ఏ/ఓ వెంకటరెడ్డి అశ్వాపురం మండలం నెల్లిపాక రెవిన్యూ గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 433/8 0 30 కుంటలను బి. జి కొత్తూరు గ్రామం వాస్తవ్యులు అయినా మల్రి సోమిరెడ్డి తండ్రి నారాయణ రెడ్డి దగ్గర 17.07.2019 నా క్రయం పొంది, సబ్ రిజిస్టర్ వారి కార్యాలయం బూర్గంపాడు నందున తన పేరున రిజిస్ట్రేషన్ కాబడినదని కావున తన స్వాధీనంలో గల భూమికి రెవెన్యూ వారి నుండి తన పేరు న పట్టాదారు పాసుబుక్ మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం అశ్వాపురం తాసిల్దార్ కి ఎండార్స్ చేశారు.

5. కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామపంచాయతీకి చెందిన జాడి సాంబలక్ష్మీ మాకు మొదటి విడత లో ఇందిరమ్మ ఇల్లు మంజూరైనదని మా దగ్గర నుండి పంచాయతీ సెక్రటరీ, ఏఈ వచ్చి ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని ఇంటి స్థలం కూడా చూసుకొని వెళ్లారని అందరితో సమానంగా ఇల్లు వస్తుందని సెక్రటరీ చెప్పారని మళ్లీ సెక్రటరీని అడగగా ఇందిరమ్మ కమిటీ వాళ్లు తీసేసారని చెప్పారు. గత సంవత్సరం తుఫాన్ సమయంలో మా పెంకుటిల్లో నుండి వరద సుమారు నాలుగు అడుగుల ఎత్తు నుండి వరద పోవడం వల్ల ఇల్లు గోడలు మరియు ఇల్లు కుంగిపోయినదని తాసిల్దార్ , ఎంపీడీవోలు వచ్చి మీకు ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయిస్తామని చెప్పారు. ఇందిరమ్మ కమిటీ వారు మా పేరును మంజూరైన ఇల్లును తొలగించారని విచారణ చేయించి తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం పిడి హౌసింగ్ అధికారికి ఎండార్స్ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతు సదస్సు వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి...

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**కొత్తగూడెం, జూన్ 23 - ప్రభాతవార్త:**




రైతు భరోసాలో భాగంగా రాష్ట్రంలోని వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా 9000 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ప్రభుత్వం సచివాలయం వద్ద నిర్వహించే రైతు సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలో ని రైతు వేదికల నుండి రైతులు ప్రత్యక్షంగా వీక్షించే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు సదస్సులు ప్రత్యక్షంగా వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మంగళవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం నాలుగు గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడియో మరియు వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలన్నారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అయినదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి రైతు వేదిక వద్ద పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు వేదికల వద్ద హాజరైన రైతుల వివరాలను నమోదు చేసి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.

# నేరాలు-దారుణాలు

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కొత్తగూడెం క్రైం, జూన్ 23 - ప్రభాతవార్త:**



తన ఆరోగ్యం బాగోలేక కొప్పురపు ప్రసాద్ అనే వ్యక్తి గత నెల 21వ తేదీన అశ్వారావుపేట పీహెచ్‌సీలో చేరారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం 108లో కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సుమారు నెలరోజులు చికిత్స పొందిన తర్వాత ఈ నెల 21వ తేదీన ప్రసాద్ మృతి చెందాడు. అతని ఊరు కానీ, బంధువుల పేర్లు కానీ ఎవరికీ తెలియవు. అతనే స్వయంగా వచ్చి అశ్వారావుపేట పీహెచ్‌సీలో అడ్మిట్ అయ్యాడని, మృతదేహం ప్రస్తుతం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో ఉంచారు. ఎవరైనా గుర్తు పడితే కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో 8712682026 నంబర్‌కు సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్టు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని గోవిందాపురం గ్రామానికి చెందిన సవలం మల్లేష్‌ను వరుసకు తమ్ముడైన సవలం నాగేశ్వరరావు ఈ నెల 21 రాత్రి కత్తితో దాడి చేసి హత్యాయత్నం చేయగా ... గాయపడిన మల్లేష్ చికిత్స పొందుతూ మృతిచెందాడు. కత్తితో దాడి చేసిన అనంతరం సవలం నాగేశ్వరరావు పరారీలో ఉండగా ... సోమవారం నిందితుడిని దుమ్ముగూడెం మండలం కాటాయిగూడెం గ్రామశివారులో దుమ్ముగూడెం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, మోటార్ సైకిల్‌ను దుమ్ముగూడెం పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. అనంతరం నిందితుడిని భద్రాచలం జడ్జీ ముందు హాజరు పరిచినట్లు దుమ్ముగూడెం సీఐ అశోక్ విలేకర్లకు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### - మరొకరికి తీవ్ర గాయాలు

### - వైద్యం కోసం హైదరాబాద్ తరలింపు

**కారేపల్లి జూన్ 23 ప్రభాతవార్త :**



సింగరేణి మండలం పేరుపల్లి పోలంపల్లి రహదారి మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అమీర్(45) మృతి చెందగా మాంగుకు తీవ్ర గాయాలు కావడంతో వైద్య చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న ఇరువురుపేరుపల్లి సమీపంలో రాత్రి సుమారు 11 గంటల సమయంలో భాగ్యనగర్ తండాకు చెందిన గుగులోతు మాంగ్ ఉసిరికాయలపల్లి కి చెందిన అమీర్ ఇరువురు బైక్ పై వస్తున్న క్రమంలో అదుపుతప్పి ప్రమాదానికి గురైనట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో అమీర్ అక్కడికక్కడే మృతిచెందగా మాన్సింగ్ తీవ్ర గాయాల పాలై స్పృహ కోల్పోయాడు. భాగ్యనగర్ తండాకు చెందిన గుగులోత్ మంగ్, ఉసిరికాయలపల్లి కి చెందిన ఎస్ డి అమీర్ ఇద్దరు ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనం పై కారేపల్లి వచ్చారు. తమ గ్రామం వెళ్లేందుకు వారు పేరేపల్లి మిదుగా భాగ్యనగర్ తండా వెళుతున్నా క్రమంలో పేరేపల్లి గ్రామపంచాయతీ జమాల పల్లి సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రాత్రి పదకొండు గంటల సమయంలో పడిపోయారు. ఈ ప్రమాదం లో ఎస్ డి అమీర్ అక్కడికక్కడే మృతి చెందగా మంగ్ కి తీవ్రంగా గాయ పడ్డాడు.రాత్రి పదకొండు గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగితే ఆ దారిలో ఎవరు ప్రయాణించకపోవడంతో తో సమాచారం తెలియలేదు, అయితే తీవ్రంగ గాయపడ్డ గుగులోత్ మంగ్ తెల్లవారు జామున 5 గంటలకు స్పృహలోకి వచ్చి తన సెల్ తో 108 కి కాల్ చేసాడు. వెంటనే 108 తో పాటు కారేపల్లి పోలీస్ కానిస్టేబుల్ సీతారాములు అక్కడికి చేరుకొని ఆయన్ను 108 వాహనంలో ఇల్లందు ఆస్పత్రికి తరలించారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు సింగరేణి కాలరీస్ ఇల్లందు ఎంప్లాయిస్ కావడం గమనార్హం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కారేపల్లి పోలీస్ లు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భద్రాచలం అభివృద్ధి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలి

**-పోలవరం ముంపు పై రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపి కేంద్రంతో,ఏపీ ప్రభుత్వంతో మాట్లాడాలి**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భద్రాచలం పట్టణంలో సిపిఎం సత్తా చాటాలని పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. రెండు రోజులపాటు జరిగే సిపిఎం భద్రాచలం పట్టణ రాజకీయ శిక్షణ తరగతులు కామ్రేడ్ చందర్రావు భవన్ నందు ప్రారంభమయ్యాయి. ముందుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి శిక్షణా తరగతులను ప్రారంభించారు. పార్టీ నిర్మాణం,పని పద్ధతులు అంశాన్ని కామ్రేడ్ మచ్చా వెంకటేశ్వర్లు బోధించగా పార్టీ కార్యక్రమం అ ఖిలభారత మహాసభల తీర్మానంను పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ బోధించడం జరిగింది. మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందుతుందని విమర్శించారు. భద్రాచలం అభివృద్ధి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని వీడాలని, పోలవరం సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి కేంద్రంతో, ఏ.పీ ప్రభుత్వంతో మాట్లాడాలని అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జే. రమేష్ మాట్లాడుతూ రోజురోజుకి ప్రజా సమస్యలు పెరిగిపోతున్నాయని ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహించడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని అన్నారు.



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు కారణంగా ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని, నిరుద్యోగం, పేదరికం, అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయని అన్నారు. అసమానతలు లేని సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు. రెండు రోజులపాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్ గా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, డి. సీతాలక్ష్మి, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,నకిరికంటి నాగరాజు, ఎస్. భూపేంద్ర, జీవనజ్యోతి, కుంజా శ్రీనివాస్, సిహెచ్ మాధవరావు, కొలగాని రమేష్, ఎస్.అజయ్ కుమార్, కనక శ్రీ, చాట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీల్లో సమస్యలను పరిష్కరించాలి

**-అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి**

**-బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**

సారపాక ,జూన్ 24, ప్రభాతవార్త: బూర్గం పహాడ్ మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసన సభ్యులు రేగా కాంతారావు సూచన మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేసి, ఈ ధర్నా కార్యక్రమంలో కొన్ని ముఖ్యమైన డిమాండ్లతో



కూడి వినతి పత్రాన్ని కార్యదర్శులుకు అందించారు. ఈ క్రమంలో సారపాక మేజర్ గ్రామ పంచాయితీలో నందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, సైడ్ కాలవలలో చెత్త చదారం పిచ్చి మొక్కలను తొలగించి పంచాయితీలో పారిశుద్ధం బ్లీచింగ్ పౌడర్ శానిటేషన్ చేయాలన్నారు. ఇండ్లలోని చెత్తను ప్రతి రోజూ సేకరించి డంపు యార్డ్కు తరలించాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, పైలెట్ ప్రాజెక్ట్ తీసుకున్నటువంటి గ్రామ పంచాయితీలలో స్పెషల్ ఆఫీసర్ను తక్షణమే నియమించాలని కోరారు. ఈ సమస్యలన్నీటిని తక్షణమే పరిష్కరించాలని ధర్న చేసి, పంచాయితీ కార్యదర్శి మహేష్కి మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో సారపాక టౌన్ ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, సారపాక టౌన్ యూస్ ప్రెసిడెంట్మ్ము లక్ష్మీ చైతన్యరెడ్డి, భూక్య కృష్ణ, మండల నాయకులు కర్రి నాగేశ్వరరావు, గుల్ మహమ్మద్, బానోత్ శ్రీను, బిట్రా సాయిబాబా, సారపాక టౌన్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పంగి సురేష్, కోడిరెక్కల రంజిత్ పాల్గొన్నారు.

## బదిలీ సర్వీస్ ను లెక్కించాలి

**-యాజమాన్యానికి గుర్తింపు సంఘానికి వినతి పత్రం అందజేసిన ఐఎన్టియుసి మిత్రపక్షాలు**



సారపాక జూన్ 24, ప్రభాతవార్త: గ్రాడ్యుటీ లెక్కించేటప్పుడు కార్మికుని బదిలీ సర్వీస్ ని కూడా పరిగణలోకి తీసుకొని లెక్కించాలని కోరుతూ యాజమాన్యంకి ఐఎన్టియుసి మిత్రపక్షాల ఆధ్వర్యంలో సోమవారం మెమోరాండం ఇచ్చారు. ఈసందర్భంగా ఐఎన్టియుసి మిత్రపక్షాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డిలు మాట్లాడుతూ గతంలో బదిలీ కార్మికునిగా రిటైర్డ్ అవుతున్న ఒక కార్మికుడు, తను ఎనిమిది సంవత్సరాల బదిలీ సర్వీస్ కలిగి ఉన్నారని తెలిపారు. కావున అతని ఎంప్లాయి సర్వీసు గ్రాడ్యుటీ లెక్కించేటప్పుడు యాజమాన్యం కేవలం ఎంప్లాయి సర్వీస్ని లెక్కిచకుండా అతని బదిలీ సర్వీస్ ని కూడా గ్రాడ్యుటీ లెక్కించేయవలసిందిగా బదిలీ సర్వీస్ లెక్కించకపోవడం వల్ల సుమారు రెండు లక్షల 50వేల రూపాయలు నష్టపోతున్నారని అన్నారు. దీని ముందుగానే లెక్కించి ఐఎన్టీయూసీ మిత్రపక్షాల యాజమాన్యంని కోరుతూ వినతి పత్రం అందజేశామన్నారు. దీని వలన భవిష్యత్తులో కూడా వందల మంది కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. అదే విధంగా గుర్తింపు సంఘం వారికి కూడా మెమోరాండం అందజేశారు. దీనిని త్వరగా యాజమాన్యంతో చర్చించి కార్మికుడికి న్యాయం చేయవలసిందిగా ఐఎన్టియుసి మిత్రపక్షాల ఆధ్వర్యంలో కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు, బదిలీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బీజేపీ నేతలు



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్)ను పురస్కరించుకుని సోమవారం భద్రాచలం పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు గుర్తుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా హాజరై మాట్లాడుతూ .. ముఖర్జీ ఏక్ దేశ్ మే దో విధాన, దో ప్రధాన్, దో నిర్మాణ్ అనే వ్యవస్థను వ్యతిరేకిస్తూ కాశ్మీర్ కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని, దేశ సమగ్రత కోసం ఆయన చేసిన పోరాటం తరం తరాలకు మార్గదర్శిగా నిలుస్తుందని కొనియాడారు. బీజేపీ కార్యకర్తలు ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ దేశభక్తిని జీవనవిధానంగా మలుచుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, భద్రాచలం సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, పిసి కేశవ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, గిరిజన మోర్చా మండల కార్యదర్శులు కణితి నవీన్, వినోద్, రవి తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర రచ్చబండ



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల విజయవంతమైన పాలనకు గుర్తుగా భారతీయ జనతా పార్టీ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న శక్తి కేంద్ర రచ్చబండ కార్యక్రమం సోమవారం దుమ్ముగూడెం మండలంలో ఘనంగా జరిగింది.మండల పార్టీ అధ్యక్షుడు కాంద్రపు త్రినాధ్ రెడ్డి అధ్యక్షతన సీతానగరం శక్తి కేంద్ర పరిధిలోని పర్ణశాల పంచాయతీలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయిన బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ గారి 11 ఏళ్ల పాలనలో గిరిజనాభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం పరిరక్షణ, బలమైన అంతర్జాతీయ గుర్తింపు దేశానికి లభించాయని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు పంపిణీ చేయడానికి కరపత్రాలు విడుదల చేశారు. భవిష్యత్తులో బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలపరచాలన్నారు.కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మ, జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి సతీష్, మండల ప్రధాన కార్యదర్శి కుందవరపు పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు కాగితాల త్రినాధ్ రెడ్డి, కమిటీ సభ్యుడు కాగితాల శ్యాము తదితర నేతలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎదుట బిఆర్ఎస్ పార్టీ ధర్నా



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుద్ధ్యం పనులు వెంటనే చేయాలని, వీధిలైట్లు ప్రతి కాలనీలో వేయాలని, డ్రైనేజీ పూడికలు తీయాలని, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనే డిమాండ్‌తో భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ మానే రామకృష్ణ ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఎదుట ధర్నా నిర్వహించి ఈవో శ్రీనివాసరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మానె మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వా 18 నెలల పాలన గడిచిన సరే ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలు ఈరోజు వరకు కూడా అమలు కాలేదని దుయ్యబట్టారు. ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేసేంతవరకు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున ప్రభుత్వం పై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తూ ప్రశ్నిస్తూనే ఉంటామని, భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హామీలన్నీ అమలు చేసేంతవరకు కూడా దశల వారి ఆందోళన కార్యక్రమం చేపడుతూ ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ నాయకులు, బిఆర్‌టియు నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్యాంప్రసాద్‌కు ముఖర్జీకు బీజేపీ చర్ల మండల కమిటీ ఘననివాళి



చర్ల, ప్రభాతవార్త : భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్)ను పురస్కరించుకుని సోమవారం చర్ల బీజేపీ మండల కమిటీ కార్యాలయంలో అధ్యక్షుడు నూప రమేష్ ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ... ఖండిత భారతదేశపు అఖండత్వ కోసం బలిదానం చేసిన మొట్టమొదటి దేశభక్తుడు అని కొనియాడారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ ఏ లక్ష్యం కోసమే అయితే బలిదానం అయ్యారో దానిని భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం 370వ అధికరణను తొలగించి, వారికి ఘనమైన నివాళి అర్పించిందని అన్నారు. అనంతరం ప్రతి బూతులో 11 మొక్కలు నాటడం నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నెంబర్ బాబా పాహీం,జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ప సుబ్బారావు, సెక్రెటరీ శ్రీనివాస చారి, చింతూరి,విశ్వనాథం,మండల ట్రెజరర్ మడి శంకర్త, బందా మధు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను తక్షణమే మంజూరు చేయాలి

**- కొత్తగూడెం కార్పొరేషన్ లో పారిశుద్ధ్య పనులు మెరుగుపరచాలి**

**- కార్పోరేషన్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ధర్నా ధర్నా**



కొత్తగూడెం టౌన్, జూన్ 23 - ప్రభాతవార్త:

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాలు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచన మేరకు సోమవారం కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్ మేనేజర్ ప్రసాద్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన ధర్నాలో ఆమె మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్యన్ని మెరుగుపరచాలని అన్నారు. వెంటనే దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయించాలని సూచించారు. కొత్తగూడెంలో అర్హులైన పేదలందరికీ తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని కోరారు. అన్ని వీధుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. డ్రైనేజీలో పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని చెప్పారు. మిషన్ భగీరథ పథకం కోసం ఎక్కడికక్కడ పైప్ లైన్ ల కోసం తవ్విన గుంటలను పూడ్చి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి. తవ్విన గుంటల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదాన్ని సీఎం రేవంత్ రెడ్డి మరిచారని విమర్శించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలని తెలిపారు. ఈ నిరసన ధర్నాలో మాజీ కౌన్సిలర్లు ప్రసాద్, పల్లపు రాజు, మైనారిటీ సెల్ నాయకులు ఖాజా భక్ష్, మునీర్, హుస్సేన్, ఎస్సీ సెల్ రామిళ్ళ మధు, ఎస్టీ సెల్ నాయకులు పూర్ణచందర్, అజ్మీరా విజయ్, రాజ మల్లయ్య, షమ్మీ, మొయినుద్దీన్, సూరి, అశోక్, నగేష్, బాబు జానీ, నాగ రాజు, మజీద్, అన్వర్ ఖాజా, తుంగ కనకయ్య, ఆర్ శ్రీనివాస్,వెంకట రమణ,రమేష్ శ్రీదేవి, శైలజ, కోమల, శ్రీనిజ, సుందర్ పాసి, టింకు, సోనీ పాసి, సౌజన్య, ఆశ, మాధవి, స్వర్ణ, లక్ష్మి, కమల, విజయ, జి విజయ, సుహాని, మహేశ్వరి, రమణ, శ్రావణ్, నసీమా, మహబూబ్, షేక్ బాజీ, షేక్ బిబి, సత్యవతి, ఖరుణ్నిసా, షణ్ముఖ, సిద్దు, బన్ను, అమన్, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మృతికి సంతాపం



రుద్రంపూర్, జూన్ 23 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ డిపార్ట్మెంట్ నందు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య రీత్యా హైదరాబాద్ కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ సోమవారం హఠాత్ వంగల శ్రీనివాసరావు మృతి చెందారు. ఆయన మృతికి కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ విభాగం తరఫున సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌వో చిత్రపటానికి నివాళులర్పించి సెక్యూరిటీ కార్యాలయంలో సంతాప సభ నిర్వహించడం జరిగింది. సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తూ అకాల మరణం చాలా బాధగా ఉందని వారి కుటుంబా సభ్యులకు సెక్యూరిటీ అధికారులు సిబ్బంది తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ మోహన్ రెడ్డి జూనియర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు షిఫ్ట్ జమిందార్ కె కుమార్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హానోక్ రాజ్ యాక్టింగ్ క్లర్క్ సురేష్ ఏ ఐ టి యు సి ఫిట్ సెక్రటరీ జె రాంబాబు మల్లికార్జున్ మైసరాజేష్ కోడి నవీన్ జితుకు రాంబాబు క్రాంతి కప్పల శ్రీనివాస్ కోడి నవీన్ పిట్టల చంద్రమోహన్ సుద్దాల శంకర్ ప్రైవేట్ సెక్యూరిటీ నూకరాజు ఈశ్వర్ కిరణ్ జూల రాజేష్ సెక్యూరిటీ ప్రవేట్ సెక్యూరిటీ సెక్యూరిటీ డ్రైవర్లు సంతాపం సభకు హాజరై వారు ఘనంగా నివాళులర్పించినారు.

## ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ పీపీ వెంకటేశ్వర్లు



రుద్రంపూర్, జూన్ 23 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియాలో డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)కొప్పుల వెంకటేశ్వర్లు సోమవారం కొత్తగూడెం ఏరియాలో పర్యటించారు. ముందుగా వారు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయమునకు రావడం జరిగింది. వారిని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, వివిధ విభాగాల అధిపతులు ఘనంగా ఆహ్వానించారు. అనంతరం డైరెక్టర్ నూతనంగా అనుమతులు వచ్చిన వీకేఓసి ఉపరితల గని సర్వే మ్యాపులను సంబంధిత జికేఓసి ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీ రమేష్‌తో తనిఖీ చేశారు అనంతరం రైల్వే సైడింగ్ పనులను సమీక్షించారు అనంతరం వారు వికేఓసి సి.హెచ్.పి కొరకు స్థల పరిశీలన మరియు పనులను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారితో కలిసి సంబంధిత అధికారులతో పరిశీలించడం జరిగింది. ఈ సందర్బంగా డైరెక్టర్ గారు రోజు వారి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారిని అడిగి తెలుసుకున్నారు.తరువాత డైరెక్టర్ గారు మాట్లాడుతూ నూతనంగా అనుమతులు వచ్చిన వికేఓసిబొగ్గు ఉత్పత్తి ప్రారంభ పనులను ఆలస్యం చేయకూడదని, ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో పూర్తి చేయాలని అలాగే వర్షాకాలంలో ఎదురైయ్యే సమస్యలను గురించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే బొగ్గు నాణ్యత సామర్థం పెంచేలా చూడాలని జీఎం గారితో పాటు సంబంధిత అధికారులకు సూచనలను సలహాలను ఇచ్చారుఈ కార్యక్రమంలో డైరెక్టర్ గారితో పాటు కొత్తగూడెం ఏరియా జీఎం ఎం.షాలేం రాజు గారు, జీఎం (సివిల్) వెంకటేశ్వర్లు, ఏజీఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, జికేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీ రమేష్, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి తౌరియా, ఏరియా సెక్యూరిటీ అధికారి యూ.అభిలాష్ ఇతర అధికారులు, సర్వే సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ సమస్యలు పరిష్కరించాలి



రుద్రంపూర్, జూన్ 23 - ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు సోమవారం రుద్రంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు గ్రామ కార్యదర్శికి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఇందిరమ్మ ఇండ్లు అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి తక్షణమే మంజూరు చేయాలని, సైడు కాలువలలో చెత్త, పిచ్చిమొక్కలు తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలి.మంచినీటి బావుల్లో నీటి నిల్వ ఉన్నచోట తక్షణమే బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, వీధి లైట్లు వెంటనే అమర్చాలని అన్నారు. ధర్నాలో మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, బీఆర్ఎస్ నాయకులు మందుల జయరాజు, మున్ను, టిచ్చి ప్రదీప్, లద్ద అజయ్, బాచి రెడ్డి, గూడెల్లి ముఖేష్, ఎండీ. రవితేజ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## బొగ్గు గనులు, కార్మికుల పరిరక్షణ కోసం బృహత్తర ఉద్యమాలకు బీఎంఎస్ రెడీ...

**- బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి**

కొత్తగూడెం, జూన్ 23 - ప్రభాతవార్త:



బొగ్గు గనులు, కార్మికుల పరిరక్షణ కోసం బృహత్తర ఉద్యమాలకు సిద్దంగా ఉన్నామని బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. బీఎంఎస్ ఆద్వర్యంలో సోమవారం వివేకానంద స్కూల్‌లో జరిగిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు - ట్రాన్స్‌కో, జెన్‌కోలు సింగరేణికి రూ.37,000 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి డిమాండ్ చేశారు. దీనిపై సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించామన్నారు., దేశవ్యాప్తంగా బొగ్గు గనుల, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరంగా, నిస్వార్థంగా పోరాడేది కేవలం బీఎంఎస్ మాత్రమే అని పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా పరిశ్రమ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి బిఎంఎస్ పనిచేస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో పి.మాధవ్ నాయక్, యాదగిరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గూడెం ప్రజల కరెంట్ కష్టాలు తీరేది ఎన్నడూ?

**- అప్రకటిత కరెంట్ కోతలు నివారించండి**

**- చెవిలో పూలు,ప్లకార్డులతో వినూత్న నిరసన**

కొత్తగూడెం టౌన్, జూన్ 23 - ప్రభాతవార్త:

నియోజకవర్గంలో అప్రకటిత విద్యుత్తు కోతలను నివారించాలని యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలోని భజన మందిరం ఎదురుగా గల విద్యుత్ డివిజన్ ఇంజనీరు కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులతో కలిసి చెవిలో పూలు, చేతిలో ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కొత్తగూడెంలో రికార్డు స్థాయిలో ఎండలు మండిపోతున్నాయని చంటి పిల్లలు,ముసలి వారు ఎండలకు ఉక్కపోతలకు బయట ఉండే పరిస్థితులు లేవని ఇంట్లో ఉందామనుకుంటే పగలు,రాత్రి అనే తేడా లేకుండా రోజుకు 20 సార్లకు పైగా అప్రకటిత విద్యుత్తు కోతలు విధిస్తున్నారని గతంలో నియోజకవర్గంలో ఎన్నడూ ఇటువంటి పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే విద్యుత్తు అధికారులు,జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని విద్యుత్తు కోతలను నివారించాలని లేని యెడల భవిష్యత్ లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు,జిల్లా ఉపాధ్యక్షుడు వీరు నాయక్,నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల రవి కుమార్,తడికమల్ల దిలీప్,సంజీవ్,బరిగడి అచ్చయ్య, శరత్, తదితరులు పాల్గొన్నారు.



# యువత క్రీడల పట్ల ఆసక్తి చూపి అంతర్జాతీయంగా రాణించాలి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల...**

**పాల్వంచ టౌన్, జూన్ 23 - (ప్రభాతవార్త):**

సమాజంలోని నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపిస్తూ తమ ప్రతిభతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఒలంపిక్స్ డే సందర్భంగా సోమవారం కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి ప్రకాశం స్టేడియం వరకు ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపిక్ రన్ నిర్వహించారు. ఒలంపిక్ రన్ ను కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు జిల్లా కలెక్టర్ జితేంద్ర వి పాటిల్ ఒలంపిక్ జ్యోతి వెలిగించి, ప్రారంభించగా కొత్వాల పాల్గొని క్రీడాకారులకు ఒలంపిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడా నైపుణ్యం కనపరచాలన్నారు, క్రీడల వలన చెడు వ్యసనాలను దూరం చేసుకోవచ్చని కొత్వాల అన్నారు.



ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, జిల్లా క్రీడాధికారి పరంధామరెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గంగిరెడ్డి, యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, కే మహిదర్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం అవగాహన సదస్సు

**- పాల్గొన్న పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్**

**పాల్వంచ క్రైం, జూన్ 23 - (ప్రభాతవార్త):**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు పాల్వంచ సబ్ డివిజన్ డీఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పాల్వంచ మండలంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల / జూనియర్ కాలేజ్ ( బాలుర)నందు విద్యార్థులకు మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. అదేవిధంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. మత్తు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు యువత బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్, పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.సురేష్, కాలేజ్ ప్రిన్సిపల్ అన్వేష్, అదేవిధంగా పాఠశాల, కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## త్రివేణి పాఠశాల 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 23 - (ప్రభాతవార్త):**




స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో త్రివేణి పాఠశాల 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.




ముఖ్య అతిథి, గౌరవ సలహాదారుడు గొల్లపూడి ప్రకాశరావు పాల్గొని 31 సంవత్సరాలలో సాధించిన విజయ పరంపర పుస్తకావిష్కరణ చేశారు. నలుగురు డైరెక్టర్ల సమక్షంలో ఆవిష్కరించి అభినందించారు. ఈ కార్యక్రమాల్లో త్రివేణి, కృష్ణవేణి డైరెక్టర్లు జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, వై.వెంకటేశ్వరరావు, సీఆర్వో కాట్రగడ్డ మురళీకృష్ణ, చీకటి అప్పారావు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌సింగ్, రాంమూర్తి, వైస్ ప్రిన్సిపాల్స్ సౌజన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భరతమాత ముద్దుబిడ్డ శ్యాంప్రసాద్ ముఖర్జీ...

**- జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 23 - (ప్రభాతవార్త):**

భారతదేశాన్ని విడగొట్టే 370 జీవోను వ్యతిరేకిస్తూ పోరా టం చేసి భారతసమాఖ్య విఘాతాన్ని అడ్డుకునే ప్రయత్నంలో ప్రాణాలు వదిలిన మహానాయకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సీతారాంపురం లో మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదానం దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాడు శ్యాంప్రసాద్ ముఖర్జీ కన్న కలలను నేటి ప్రధాని నరేంద్ర మోదీ 370



జీవోను రద్దు చేసి నెరవేర్చారని గుర్తు చేశారు. బీజేపీ. పార్లమెంట్ కోకన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు శక్తి కేంద్ర ఇంచార్జ్ మాలోత్ మహాలక్ష్మీ, వినోద్ కుమార్. దినేష్. లక్ష్మణ్, లక్ష్మ. హేమీ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం

**పాల్వంచ టౌన్, జూన్ 23 - (ప్రభాతవార్త):**



మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగు బంజారా కాలనీ నివాసి అయిన బట్టు మంజుల అనే మహిళ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆమెకు సోమన్న ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. ఆమెకు భయంకరమైన ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చింది. దానికి సంబంధించిన వైద్యమునకు వాళ్ళ దగ్గర ఉన్న కొన్ని డబ్బులు అప్పులు చేసిన డబ్బులతో కీమోథెరపీ ట్రీట్మెంట్ చేపిస్తున్నారు. కానీ ప్రస్తుతం మెడిసిన్ తీసుకోవడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు, బాధితులు ఈ విషయను పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ దృష్టికి తీసుకొని వచ్చారు, ఆయన వెంటనే స్పందించి తన మిత్ర బృందంతో కలిసి రూ. 22,000 నగదును ఇచ్చారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, చలవాది రాజ్యలక్ష్మీ, కొత్తగుండ్ల కుటుంబరావు, సునీత, కొండ్లె శ్రీనివాస్, మిట్టు రవీందర్, కళాంజలి నాయుడు, పెనుకొండ కార్తీక్ ఏ డి ఈ, సంపత్ మంత్రి, గోవింద్ మణియార్ ఇంకా అనేకమంది పాల్గొన్నారు



## పంచాయతీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 23 - (ప్రభాతవార్త):**

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు పంచాయతీలలో నెలకొన్న సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు అందజేత కార్యక్రమాన్ని



చెత్త చదరం పిచ్చి మొక్కలను తొలగించి పంచాయతీ లో పారిశుద్ధం బ్లీచింగ్ పౌడర్ శానిటేషన్ చేయాలని అన్నారు. రేగళ్ల పెద్ద తండా పంచాయతీ సెక్రెటరీకి వెంవా రాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి లావుడ్య పూర్ణ, నాయకులు భూక్యా సాగర్, లావుడ్య శ్రీహరి, నువ్వు నాతో రమేష్, అరుణ్, గూగులోత్ వీరన్న, మహిళా కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల పెద్ద తండా గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, సైడ్ కాలవలలో

## పాఠశాలకు బీరువా వితరణ

**చుంచుపల్లి, జూన్ 23 - (ప్రభాతవార్త):**

తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్ వారి ఆధ్వర్యంలో కొత్తగూడెం, రామాంజనేయ కాలనీ మండల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సభ్యులు సీతారామ శాస్త్రి ద్వారా హెడ్మాస్టర్ జగ్గీదాస్ విజ్ఞప్తి మేరకు బజ్జూరి లవణ్ కుమార్, సుజన దంపతులు(యూఎస్ఏ) ఆర్థిక సహకారం తో పదకొండు వేల రూపాయలు విలువైన ఒక ఐరన్ బీరువా వితరణ, అలాగే ఒక సివిల్ వర్క్(రెండు తరగతి గదులు మధ్య దారి)చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీ కొల్లు నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ దాతలు అమెరికా నుంచి మన అసోసియేషన్ ద్వారా సేవలను అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుముందు కూడా వారు పేద విద్యార్థులకు అవసరమైన



సహకారం అందించాలని కోరారు. సెక్రటరీ సురేష్ కుమార్, సభ్యులు అంజనానందం, పాండురంగారావు, కామేశ్వరరావు, తోట సమ్మయ్య, సోందుబాబు, కొండా రాములు, శివ రామక్రిష్ణ, మైనేని నాగేశ్వరరావు, గురుమూర్తి, ధర్మారావు, మాజీ సర్పంచ్ శ్రీ జ్ఞానమూర్తి, పాఠశాల ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్లకు వెంటనే బోనస్ రూ. 500 లు విడుదల చేయాలి

-తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి

బోనకల్, ప్రభాతవార్త :



సన్న వడ్లకు వెంటనే రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ. 500 రూపాయలు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ప్రజా పాలనలో మండల తహసిల్దార్ మద్దెల రమాదేవికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి సన్న వడ్లకు రూ. 500 రూపాయలు ఇస్తామని ప్రకటించి, నెలల గడుస్తున్న ఆ రూ. 500 రూపాయలను రైతులకు నేటికీ ఇవ్వకపోవడం రైతులను మోసం చేయటమేనన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని, ఆ హామీని కూడా అమలు చేయడం లేదన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రైతు భరోసా ఇవ్వాలని ఆ వినతి పత్రంలో డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం రైతులు వ్యవసాయం ప్రారంభించి పత్తి పంటను సాగు చేశారన్నారు. కానీ రైతులందరికీ రైతు భరోసా వేయకుండా ఎకరాల పేరుతో దశలవారీగా వేస్తామని ప్రకటించడం రైతులను మోసం చేయటమేనన్నారు. అధికారంలోకొచ్చిన పార్టీలన్నీ తాము రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసమే పనిచేస్తామని ప్రకటనలు చేస్తారే తప్ప ఆచరణలోకి వచ్చే సరికి అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం అన్నదాతలు ఏదో ఒక పేరుతో ఆర్థికంగా నష్టపోతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాల్సిన పాలకులు ఆదుకోకపోవటం వలన రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని, లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ప్రత్యక్ష ఆందోళన దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం డివిజన్ నాయకులు కిలారు సురేష్ రైతు సంఘం నాయకులు పారుపల్లి పూర్ణచంద్రరావు, మందడపు రామారావు, గుగులోత్ నరేష్, సాదం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గ్రామదీపికలు వెలుగు ఆఫీసులో స్థానిక ఏపిఎం జగదీష్‌కు సమ్మె వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ దీపికలను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.బీ .నర్సారెడ్డి మాట్లాడుతూ... బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ 11 సంవత్సరాల కాలంలో కార్మికులపై నిరంకుశత్వాన్ని ప్రదర్శిస్తూ, వారికున్న మౌలిక హక్కులను కూడా కాలరాస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలను, అవలంబిస్తున్నదని, బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను తుంగలో తొక్కి, కార్మిక కోడ్లు తీసుకొచ్చి ,గతంలో బానిస సమాజంలో, బానిసలను ఏ విధంగా హింసించే వాళ్ళు ఆ విధంగా మోడీ ప్రభుత్వం హింసిస్తున్నదని, పని గంటలు పెంచుతూ, కార్మికుల చట్టాలన్నీ రద్దుచేసి, నాలుగు కోడ్‌లుగా తీసుకొస్తూ, వారికి ఏ విధమైన కార్మిక హక్కులు లేకుండా చేస్తున్న ఈ బీజేపీ ప్రభుత్వాన్ని కి బుద్ధి చెప్పాలని, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఐక్య సంఘటనగా ఏర్పడి, జూలై 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు, పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. కావున కార్మికులు తమ హక్కులు రక్షించుకొనుటకై ,తొమ్మిదో తేదీ జరిగే, దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు వైవి రామారావు , రాంబాబు,మరియు గ్రామ దీపికల సంఘం జిల్లా నాయకులు చంద్ర లీల, స్థానిక గ్రామ దీపికల సంఘం నాయకులు, సీతారత్నం, రమాదేవి ,కామేశ్వరి, శ్యామల, సల్మా, మరియు అనేకమంది గ్రామదీపికలు పాల్గొన్నారు.



# ఎంపీయూపీఎస్ నల్లబెల్లి హెచ్ఎం ప్రేమ్‌సాగర్ హఠాన్మరణం

-రూ.30వేల ఆర్థిక సహాయం చేసిన ఎంఈవో సమ్మయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని చిన్ననల్లబెల్లిలో గల ఎంపీయూపీఎస్ పాఠశాలలో హెడ్ మాస్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న మోతుకూరి ప్రేమ్‌సాగర్ సోమవారం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆయన నివాసం వద్ద భౌతికకాయాన్ని ఉంచగా దుమ్ముగూడెం మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. దహన సంస్కారాల నిమిత్తం రూ.30వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా దుమ్ముగూడెం మండల పరిధిలోని పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నివాళులు నివాళులు అర్పించారు.






# ప్రాథమిక పాఠశాలలకు హెచ్ఎం పోస్టులను కేటాయించాలి

టియస్ యుటియఫ్ డిమాండ్

బోనకల్, ప్రభాతవార్త :

యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం బోనకల్ మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో సభ్యత్వం,జనరల్ ఫండ్ క్యాంపెయన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ప్రాథమిక పాఠశాలలకు పిఎస్ హెచ్ఎం పోస్టులు కేటాయించాలని, బదిలీలు ,ప్రమోషన్లను చేపట్టాలని పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని, ప్రాథమిక పాఠశాలల్లో ఎల్కేజీ తరగతులు ప్రారంభించేందుకు అనుమతులు ఇవ్వాలని, ప్రాథమిక పాఠశాలలకు ప్రత్యేక ఇంగ్లీష్ పోస్టు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు, మండల అధ్యక్షులు చిన్న రంగారావు మండల ఉపాధ్యక్షులు పి. గోపాలరావు కోశాధికారి జల్లా. కోటయ్య మండల కార్యదర్శులుకె. సురేష్ ,పి .నరసింహారావు , ఎం నారాయణకె.నిర్మల నరేంద్ర సింహ, యన్ వెంకటేశ్వర్లు, కేశవరావు హరికృష్ణ , రామారావు, వి అరుణ కుమారి,తదితరులు పాల్గొన్నారు



# పర్ణశాల పీహెచ్‌సీను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల oలోని పర్ణశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సోమ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రులలో అందించే సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సీజన్‌లో వచ్చే వ్యాధుల గురించి, ఆసుపత్రి సమస్యల గురించి పీహెచ్‌సీ డా.రేణుకారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.వి. అమ్మాజీ, హెచ్.ఏ.నాగేశ్వరరావు, స్టాఫ్ నర్సు సుజాత, ఎల్.టీ.సురేష్, ఫార్మాసిస్టు కృపారాణి, వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

భద్రాచలం, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం,ఉమ్మడి ఖమ్మం జిల్లా సభ్యుడు, ఐటిడిఏ ఈఈ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న తోట వెంకటేశ్వరరావు ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా సోమవారం భద్రాచలం డివిజన్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం తరుపున రూ.3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ సంఘ కొత్తగూడెం జిల్లా డ్రైవర్ల సంఘం కన్వీనర్ శ్రీనివాసరావు చేతులమీదుగా అన్నారు. వెంకటేశ్వర్లరావు కుటుంబానికి ప్రభుత్వం తరఫున రావలసిన అన్ని బెనిఫిట్స్ ఇప్పించడానికి కృషి చేస్తామని, అంతవరకు వారి కుటుంబాన్ని డ్రైవర్ల సంఘం తరఫున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం కో.కన్వీనర్, భద్రాచలం డివిజన్ ప్రెసిడెంట్ రాఘవులు, కోకన్వీనర్ నాగరాజు ఆమరనాథ్ రావు, ఐటిడిఏ డ్రైవర్ జానీ, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటరామిరెడ్డి, ఐటీడీఏ మెకానిక్ జానీ, మాజీ అధ్యక్షులు ఆదినారాయణ, మెడికల్ అండ్ హెల్త్ డ్రైవర్ చంద్రశేఖర్,మిగతా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలి

సిపిఐ బోనకల్, ప్రభాతవార్త :

వైరామధిర ప్రధాన రహదారికి తక్షణమే చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రజావాణి ప్రత్యేక అధికారులను సోమవారం కలిసి పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. వైరా మధిర ప్రధాన రహదారిపై బోనకల్ క్రాస్ రోడ్డు, రాపల్లి స్టేజ్, బ్రాహ్మణపల్లి, కలకోటల వద్ద రోడ్డు అధ్వాన్నంగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రోడ్డుపై పెద్ద గుంటలు పడడంతో అత్యవసర సమయాల్లో అంబులెన్స్ లో రోగులను మధిర, ఖమ్మం ప్రాంతాలకు చేర్చడానికి ప్రయాసలు పడాల్సి వస్తుందన్నారు. రోడ్డు దెబ్బతిని గుంటలు పడ్డ ప్రదేశాలల్లో వర్షపు నీరు చేరి ప్రమాదంగా మారాయని అన్నారు. ఇప్పటికైనా ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మల్లు దృష్టి సారించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమితి సభ్యులు కొంగర భాస్కరరావు, గుంపుల జయరాజు, జి కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు



# రోడ్లపైకి ఎగబాకుతున్న వ్యాపారులు

**ఆర్అండ్‌బి స్థలాలు అద్దెకివ్వబడును..**
**3 వేల నుంచి 5 వేల వరకు డిమాండ్..**
**ఫుట్‌పాత్ దాటి వచ్చి రోడ్లపైనే వస్తువులు..**
**అధికారులు నిర్లక్ష్యం వీడేది ఎప్పుడు..?**

**కల్లూరు, జూన్ 23, ప్రభాతవార్త**

కల్లూరు పట్టణంలో వ్యాపారులు రోడ్లపైకి ఎగబాకుతున్నారు. దీంతో ప్రజలు పాదాచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో ట్రాఫిక్ సమస్య ఇబ్బందిగా మారింది. రోడ్లపైనే వారి షాపుల ముందు స్థలాలను అద్దెకిస్తున్న సంఘటనలు వినిపిస్తున్నాయి. చిరు వ్యాపారులు తమ జీవన భృతి కొరకై షాప్‌ల యజమానులు చిరు వ్యాపారుల నుంచి రోజుకు వంద రూపాయలు నుంచి రెండు వందల రూపాయలు వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. కొన్ని స్థలాలు వ్యాపారాలకు అనుకూలంగా ఉండే వారికి అధిక మొత్తం విక్రయిస్తున్నారని అంటున్నారు. దీంతో రోడ్లపై ఎగబాకిన వ్యాపారులను బట్టి పాదాచారులకు తిప్పలు తప్పడం లేదు. ఖమ్మం నుంచి రాజమండ్రి రాష్ట్ర రహదారి కావడంతో వాహనాలు రద్దీగా ఉండటం కొన్ని సందర్భాల్లో పాదాచారులు సైకిల్, టూ వీలరతో వచ్చే సందర్భాల్లో ప్రధాన సెంటర్లో పెద్ద వాహనాలు వచ్చినప్పుడు వారి నుండి తప్పించుకునే పరిస్థితి లేకపోవడంతో ప్రమాదం జరిగిన సంఘటనలు కనబడుతున్నాయి. ఫుట్‌పాత్ దాటి రావడం వలన ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయంతో పాటు నడిచి వెళ్ళే వారికి ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయి. గతంలో పలు సందర్భాలలో ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు చర్యలు ప్రారంభించగా చిరు వ్యాపారులు ఫుట్‌పాత్ దాటి ఆరు అడుగుల వరకు వ్యాపారాలు నిర్వహించుకోవడానికి అవకాశం కల్పించడని అధికారులను వేడుకోవడం జరిగింది. అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టకపోవడంతో మరలా యథావిధిగా పరిస్థితులు నెలకొన్నాయి. పట్టణంలో పాయంత్రం నాలుగు గంటలు దాటితే రోడ్లు కిటకిట లాడుతుంటాయి. ఇటు నూతన బస్టాండ్ నుంచి ఎన్ఎస్‌పి వరకు ఫుట్‌పాత్ మీద చిరు వ్యాపారాలు టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్ళు, పండ్ల వ్యాపారాలు, పలు వాహనలు రోడ్లపైనే పార్క్ చేయడంతో ప్రజలు, వాహనదారులు రోడ్లపైనే



పార్క్ చేయడంతో ప్రజలు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీని వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కల్లూరులో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రతి రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లయితే ప్రధాన సెంటర్లో అతి వేగంగా వెళుతున్న వాహనాలు కూడా నియంత్రించడానికి అవకాశం ఉంనది, ఎవరికీ ఇబ్బందులు లేకుండా ఈ విషయంపై అధికారులు ఎలా స్పందిస్తారని ప్రజలు అంటున్నారు.

**వాహనదారులు నిర్లక్ష్యం ప్రమాదాలకు నిలయం...**

వాహనదారుల నిర్లక్ష్యం కూడా లేకపోలేదు. వారు నిర్లక్ష్యం మూలాని ప్రమాదాలు జరిగే పరిస్థితి కూడా కనబడుతున్నాయి. షాప్‌ల దగ్గరకు వచ్చిన వారు స్థలం లేక పోవడంతో ఒక్కొక్క సందర్భంలో వాహనాలకు రోడ్లపైనే పెట్టడం పరిపాటైంది. వాహనదారుడు భయం లేని తనం నిర్లక్ష్యంగా ప్రవర్తించడం వలన ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయి. వాహనాల రద్దీ పెరగడం వలన దీనికి తోడు ప్రధాన సెంటర్లో మండలంలో ఉన్న 31 గ్రామ పంచాయితీల నుంచి తమ అవసరాల కొరకు రాకపోకలు కొనసాగించడం జరుగుతుంది. ఈ విధంగా రోడ్డుపై తీవ్ర ఆటంకం కలిగే పరిస్థితి ఉంటుంది. దీనికి తోడు తల్లాడ, తిరువూరు, పెనుబల్లి, మధిర రోడ్డు నందు లోకల్ ఆటోలు ఉండటం వల్ల ప్రధాన సెంటర్లో కొంత ఇబ్బందులు లేకుండా ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



**ఫుట్‌పాత్‌లు దాటి రేకుల షెడ్లు..**

పట్టణంలో వ్యాపార సముదాయం నుంచి ఫుట్‌పాత్ దాటి రోడ్డుకు ఆనుకునే విధంగా రేకులషెడ్లు, బండ్లు ఉండటం వలన రోడ్డు మూసివేయడం కొంద ఇబ్బంది ఏర్పడుతుంది. గతంలో రోడ్డుపై వెళుతున్నటువంటి కొంత మంది వ్యక్తులకు వాహనాలు మీదకు వస్తున్న తప్పించుకోవడానికి ప్రయత్నం చేసిన రోడ్డు పక్కన సరైన స్థలం లేకపోవడంతో ప్రమాదం జరిగిన సంఘటనలు కో కొల్లలున్నాయి. కానీ రోడ్డు దిగి వెళదామనుకున్న సమయంలో అక్కడ రోడ్డు పక్కనే వ్యాపారం చేసే రకరకాల వ్యాపారాలకు సంబంధించిన వారి వస్తు సామాగ్రి రోడ్డు మీద ఉండటం ఇబ్బందికరంగా మారిన సంఘటన ప్రస్తుతం కనబడుతున్నాయి. ఇప్పటికైనా రోడ్డుపై ఉన్న షాప్‌ల సామాన్లు తొలగించాలని, ట్రాఫిక్ అంతరాయం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుని, రోడ్డు క్లియర్ చేస్తే ప్రమాదాలు జరగకుండా, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండే అవకాశం కలుగుతుంది. పటిష్టమైన చర్యల కోసం నిర్లక్ష్యంగా వ్యవహరించే షాప్ యజమానులకు నోటీసులు ఇచ్చి చర్యలు చేపట్టినట్లయితే ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండే అవకాశం ఉంది.

**ప్రజల ఆగ్రహం....**

రోడ్లపై ఎగబాగడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సరైన దృష్టి పెట్టకపోవడం వలన ప్రతి ఒక్కరు బాధ్యత లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు సరైన దృష్టి పెట్టి చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, నేత్రశస్త్ర చికిత్స శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

**-రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బ్రోచర్ ఆవిష్కరించిన ఐటిడిఏ పీవో**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఈ నెల 29న భద్రాచలంలో, 30వ తేదీన దుమ్ముగూడెంలో నిర్వహించనున్న ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, నేత్రశస్త్ర చికిత్స శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ పీవో బి.రాహుల్ ప్రజలకు సూచించారు. సోమవారం పీవో ఛాంబర్‌లో ఇందుకు సంబంధించిన బ్రోచర్‌లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ... ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్, వికాస తరంగిణి భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎస్ఆర్ఐ వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వారి సహకారంతో పేద ప్రజలు, గిరిజన సంక్షేమం కొరకు ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరములు ఆదివాసీ గిరిజనులు, పేద ప్రజల సంక్షేమం కోసం భద్రాచలంలోని మారుతి నర్సింగ్ నర్సింగ్ కాలేజి నందు ది.29.06.2025న ఆదివారం, 30.06.2025న సోమవారం దుమ్ముగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించబడుతున్నవని, ఈ శిబిరములలో కేన్సర్ లక్షణాలు గల వారికి ప్రఖ్యాతి చెందిన కేన్సర్ వ్యాధి చికిత్సలో నిపుణులైన యంఎన్‌జె కేన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ 1000 పడకల ఆసుపత్రి వారి బృందముతో పాటు భద్రాచలంకు చెందిన డా.వి.జయభారతి స్త్రీల వైద్య నిపుణురాలు, డా.యం. మధుమోహన్ రెడ్డి సర్జికల్ ఆంకాలజిస్ట్, డా.పి. ప్రజ్ఞగైనిక్ ఆంకాలజిస్ట్ నిపుణులైన వైద్యులచే నిర్వహించబతున్నదని, పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరములు, అవసరమైన వారికి కేటరాక్ట్ కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించబడునని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా కో .ఆర్డినేటర్ డా.ఎస్. ఎల్.కాంతారావు మాట్లాడుతూ ... సహకారం అందించిన భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరములో ఉచితంగా పరీక్షలు చేసి ఆరోగ్యశ్రీ ఉన్న వారికి ఆ పథకం ద్వారా ఉచితంగా వైద్య చికిత్స అందించబడునని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డా.ఆర్.చైతన్య, వై. సూర్యనారాయణ, ఎ.జగదీష్, బి.రాజారెడ్డి, వి. కామేశ్వరరావు, కె. అబ్రహం, గట్టు వెంకటాచారి, నక్కా వెంకన్న యాదవ్, డా.భాను ప్రసాద్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ ఏజెన్సీల అక్రమం దందా

**-నిబంధనల ప్రకారం నిర్ణీత దూరం వరకు ఫ్రీగానే డెలివరి చేయాలి**
**-హోటల్స్, రెస్టారెంట్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో అక్రమ సిలిండర్లు డెలివరీల పేరుతో అదనపు వసూలు**
**-పట్టించుకోని సివిల్‌సప్లై అధికారులు**

**వైరా, జూన్23, ప్రభాతవార్త:**

వైరా పట్టణ పరిధిలో గృహ అవసరాల కోసం వినియోగించాల్సిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్‌ను వైరా మండలంలో పకనకదారి పడుతున్నాయి. పేద, మధ్యతరతి ప్రజలకు అందించే సబ్సిడీ గల వంటగ్యాస్‌ను కొంతమంది వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా బ్లాకులో కొనుగోలు చేసి తమ వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నారు. ఎక్కడ చూసినా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లే కనబడుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కుతూ నిర్భయంగా ఈ సిలిండ్‌ను వాడుతున్న పట్టించుకునే నాధుడే లేకపోయిన పరిస్థితి నెలకొంది. గ్యాస్ ఏజెన్సీల అత్యాశ వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాలో కొందరు డీలర్లు అదనపు వసూళ్లతో వినియోగదారులను నిలువు దోపిడి చేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు



చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం నిర్ణీత దూరం వరకు ఫ్రీగానే డెలివరీ చేయాలి. నిర్దేశిత దూరం దాటి గ్యాస్ సరఫరా చేస్తే నిర్ణీత మొత్తంలోనే డబ్బులు తీసుకోవాలి. కాని కిలోమీటర్ల దూరం కూడా లేనిచోట్ల కూడా ఒక్కో సిలిండర్‌పై రూ.50ల నుంచి రూ.80ల వరకు వసూలు చేస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీకి కూత వేటు దూరంలో అందివ్వాల్సిన సేవలపైనా భారం మోపుతూ ఇబ్బందులు పెడుతున్నారు. అదనంగా ఎందుకు ఇవ్వాలని ఎవరైనా ప్రశ్నిస్తే సిలిండర్ సరఫరా సమయంలో చుక్కలు చూపిస్తున్నారు. సదరు వినియోగదారుడి వివరాలను నోట్ చేసుకొని ఆలసనయంగా సిలిండర్లు పంపిణీ చేయడం లేదంటే లేనిపోని సాకులు చెప్పి సతాయించడం పరిపాటిగా మారింది. డెలివరీ బాయ్స్ రూపంలో అదనపు చార్జీలు తీసుకుంటున్న పట్టించుకునే వారే కరువయ్యారు.





**చిల్లరే కదా అనుకుంటే...**

గ్యాస్ ఏజెన్సీ వారు రోజుకి సుమారు రూ.200ల గ్యాస్ సిలిండర్లు మండలంలో సరఫరా చేస్తే ఒక్కో బండకి రూ.60లు చొప్పున లెక్కేసుకుంటే రోజుకు రూ.12వేలు అలా నెలకి లెక్కేసుకుంటే రూ.3.12లక్షలు ఆదాయం గ్యాస్ ఏజెన్సీ వారు సంపాదిస్తున్నారు.

**ఏజెన్సీ యాజమాన్యం...**

వార్తాపత్రిక ఈ విషయాన్ని ఏజెన్సీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లే వివరణ అడిగితే ప్రయత్నం చేయగా యాజమాన్యం సరైన సమాధానం చెప్పకుండా ఫోన్‌కి అందుబాటులో లేకుండా కాలం గడుపుతున్నాయి.

**సివిల్‌సప్లై అధికారులు..**

సివిల్‌సప్లై అధికారులకు ఇట్టి విషయంపై వారి దృష్టికి తీసుకుపోగా జిల్లా అధికారులు తప్పకుండా చర్యలు తీసుకుంటాం అని అలాంఠ చర్యలకు ఎవరైనా పాలనపడితే ఉపేక్షించేది లేదు గ్యాస్ ఏజెన్సీలు కూడా రద్దు చేస్తామని వివరణ ఇచ్చారు.

## స్పందన స్వచ్ఛంద సంస్థ ద్వారా మంచినీటి సదుపాయం

**ములకలపల్లి ప్రభాత వార్త:**



తిమ్మంపేట గ్రామం ఆనందపురం కాలనీ లో సుమారు 60 కుటుంబాలు సరియైన మంచినీటి సదుపాయం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని శ్రీ యం.డానియల్ ద్వారా స్పందన స్వచ్ఛంద సంస్థ వారి దృష్టికి తీసుకొని వెళ్ళగా స్పందన స్వచ్ఛంద సంస్థ వారు స్పందించి వెంటనే ఆ కాలనీకి కావలసిన మంచినీటి సమస్యను తీర్చడానికి సుమారు నాలుగు లక్షల రూపాయల వ్యయంతో వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేశారు. సంస్థ ప్రతినిధి అయినా ప్రేమ దేవ సహాయం చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి నీటి సదుపాయ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం సామెల్ సుధీర్ ఆధ్వర్యంలో వచ్చిన గ్రామ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పాల్గొన్న కాలనీలోని అన్ని కుటుంబాలకు బట్టలు,సామాన్లు ,శానిటేషన్ బాటిల్స్ అందించారు. ఈ సందర్భంగా ఆనందపుర గ్రామస్తులు హర్షాన్ని వ్యక్తం చేసి స్పందన స్వచ్ఛంద సంస్థ కి ఎప్పుడు రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేరీ, మహేశ్, భాస్కర్ సంస్థ ప్రతినిధులు వెంకటేశ్వరరావు, దుర్గ ప్రసాద్ గ్రామ పెద్దలు రవ్వ నరేష్, మడకం రమేష్, సున్నం రాజు, ఆది తదితరులు పాల్గొన్నారు.



# మున్నేరు రిటైనింగ్ వాల్ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-పోలేపల్లి గ్రామంలో భూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
-మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం బ్యూరో, జూన్ 23, ప్రభాత వార్త: మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రణాళికాబద్ధంగా చేపట్టి, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల, భూ సేకరణ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.గత సంవత్సరం వచ్చిన వరద, మున్నేరు నదికి ఇరువైపులా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతి, రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ, భూ నిర్వాసితులకు ఇచ్చే ప్రభుత్వ స్థలం వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. మున్నేరు నదికి ఇరువైపులా ఎనిమిదిన్నర కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్ల రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, వీటీ కోసం మొత్తం 245 ఎకరాల భూమి అవసరమని, ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న భూమిలో 5 కిలోమీటర్ల మేర పనులు జరుగుతున్నాయని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన 138 ఎకరాల పట్టా భూమి సేకరణ చేయాలని నిర్ణయించామని అన్నారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొంత అభివృద్ధి చేసి పరిహారంగా అందించేలా స్థానిక రైతులను ఒప్పించాలని అన్నారు. మున్నేరు నదికి ఇరువైపులా సేకరించాల్సిన పట్టా భూముల రైతులతో పలుమార్లు చర్చలు జరిపి 70 ఎకరాల వరకు ఒప్పించామని అధికారులు తెలిపారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలో వెంచర్, 100 ఫీట్ రోడ్డు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసిన భూమి పట్టాదారులకు అందించాల్సి ఉంటుందని అన్నారు. పోలేపల్లి ఏరియాను ముందు గ్రౌండ్ లెవెలింగ్ పనులు, 100 ఫీట్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పోలేపల్లి గ్రామంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ లాగా అంతర్గత రోడ్లు, స్కూల్స్, త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రతి వారం పనుల పురోగతి నిర్దేశిత లక్ష్యాలను పెట్టుకోవాలని అన్నారు. ప్రకాష్ నగర్ చెక్ డ్యాం బ్యాక్ వాటర్ కారణంగా ముంపు పెరుగుతుందని, దానిని తొలగించడానికి ప్రతిపాదనలు పంపామని అధికారులు తెలిపారు. ప్రభుత్వ శాఖలతో ఫాలో అప్ అవుతూ త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణం పనులకు, సింగరేణి, జాతీయ రహదారుల నిర్మాణం అవసరమైన భూ సేకరణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్ గౌడ్, నేషనల్ హై వే పిడి రామాంజనేయ రెడ్డి, మేనేజర్ దివ్య, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## విపత్తు నివారణ కోసం అందుబాటులో ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, జూన్ 23, ప్రభాత వార్త : రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని జిల్లాలో వరద విపత్తుల నిర్వహణ కోసం ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను ముందస్తుగా స్థానికంగా అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లాలో గత ఏడాది వచ్చిన భారీ వరదల దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లా కేంద్రంలో 24 సభ్యులతో కూడిన ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందం, 24 సభ్యులతో కూడిన ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలను సమాయత్తం చేశామని, వీరికి అవసరమైన అన్ని రకాల సామాగ్రి అందుబాటులో పెట్టుకున్నామని, రానున్న రోజులలో ఎటువంటి పరిస్థితులు వచ్చిన, ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# త్రివేణి విద్యా ప్రస్థానంలో ఎన్నో విజయాలు

పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి

ఖమ్మం విద్యా విభాగం జూన్23, ప్రభాత వార్త: త్రివేణి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఘనంగా జరిగాయి. కొత్తగూడెం పట్టణంలో విద్య సేవ చేయాలనే సంకల్పంతో పురుడు పోసుకున్న త్రివేణి విద్యాసంస్థ 32 ఏళ్ల విద్యా ప్రస్థానంలో ఎన్నో విజయాలు త్రివేణి సొంతం చేసుకుంది. బోధనాభ్యాసన కార్యక్రమంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ప్రముఖమైంది అయితే అందుకు అనుభవం కలిగిన ఉపాధ్యాయుల అవసరం ఎంతో ఉందని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో తెలియచేసారు. డిజిటల్ క్లాస్ రూమ్స్, యాక్టివిటీ బేస్డ్ ఎడ్యుకేషన్, ఐఐటి ఫౌండేషన్, ఐఐటి ఇంపాక్ట్, ఇగ్నైట్ ఎడ్యుకేషన్ సిస్టం, మొదలైన కార్యక్రమాలతో విద్యారంగంలో ఎప్పటికప్పుడు నూతన విధానాలను అందిపుచ్చుకుంటూ విద్యార్థులకు ఉత్తమ శిక్షణను అందిస్తున్నదని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గణితం సులభంగా నేర్చుకోవడం కోసం అబాకస్, ముందు జరిగిన తరగతులకు సంబంధించిన అంశాలను వెంటనే రివిజన్ చేసుకోవడం కోసం స్టడీ అవర్ ప్రోగ్రాం, వీటితో పాటుగా వేకప్ కాల్స్, గేమ్స్ అండ్ డ్రాయింగ్ కల్చరల్ ఆక్టివిటీస్, ఇంట్రా అండ్ ఇంటర్ హౌస్ కాంపిటీషన్స్ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసే ప్రయత్నం నిరంతరం త్రివేణిలో జరుగుతూనే ఉంటుందని పేర్కొన్నారు . గొల్లపూడి జగదీష్ కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి లు డైరెక్టర్లుగా కలిసి కృష్ణవేణి జూనియర్ కళాశాలను స్థాపించి జూనియర్ కళాశాల కంటే పాఠశాల రంగంలో విద్యార్థులకు ఎక్కువగా అండగా నిలువవచ్చు అనే సంకల్పంతో త్రివేణి పాఠశాలను నెలకొల్పడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.



## శారద ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

సందర్శించిన ఏసీపీలు రమణమూర్తి ,తిరుపతి రెడ్డి, సాంబరాజు,



క్రైమ్ ఖమ్మం జూన్ 23 ప్రభాతవార్త : ఖమ్మం నగర పరిధిలోని తంసలాపురం కొత్త కాలనీలో సోమవారం నూతనంగా శారద ప్యూరిఫై డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు, ఖమ్మం నగర ఏసిపి , ఎస్ ,వి, రమణమూర్తి, రూరల్ ఏసిపి, బి ,తిరుపతిరెడ్డి, ఎస్ బి ,ఎసి పి, ఎస్ సాంబరాజు ప్లాంటును సందర్శించారు, నగర మేయర్ పును కొల్లు నీరజ స్వహస్తాలతో ప్రారంభించిన కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ మేడరపు వెంకటేశ్వర్లు, నాయకులు ఆళ్ల అంజిరెడ్డి, మందడపు బ్రహ్మ రెడ్డి బండారు నరసయ్య బసవమ్మలతో, కలిసి ప్యూరిఫైడ్ సిస్టంను పరిశీలించారు, ఈ కాలనీ ప్రాంతంలో ప్రజలకు స్వచ్ఛమైన, నాణ్యమైన, తాగునీటిని అందించాలానే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ నిర్వాహకు రాలు, నల్లి శారదను అభినందించారు.

# నగరంలో మాదకద్రవ్యాల ముప్పు నిరసిస్తూ వెల్లివిరిసిన చైతన్యం

-మొక్కలు నాటిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్
-అవగాహన సదస్సులు భారీ ఎత్తున ప్రదర్శనలు
-హాజరైన ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు విద్యార్థిని విద్యార్థులు





క్రైమ్ ఖమ్మం జూన్ 23 ప్రభాతవార్త : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంలో భాగంగా సోమవారం ఖమ్మం నగరంలో పెద్ద ఎత్తున ప్రదర్శనలు అవగాహనలు నిర్వహించి ప్రజల్ని చైతన్యపరిచారు, జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఈ మేరకు ర్యాలీల ను ప్రారంభించి వివిధ ప్రాం తాల విద్యాలయాల్లో మొక్కలు నాటి ప్రజల కు అవగాహన కల్పించారు, వీటికి సంబంధించిన పోస్టర్ల సైతం ఆవిష్కరించారు, యువత చెడు వ్యసనాల మళ్ళించకుండా ప్రకృతి వైపు మళ్ళి ఇస్తే నాటిన ప్రతి మొక్క భవిష్యత్తులో బాటలు వేస్తాయని గుర్తు చేశారు, పాఠశాలలో కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగం పై వాటి వల్ల దుష్ప్రభావాలు ఫలితం యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచనలు చేశారు, ఎవరైనా చెడు వ్యసనాలకు మారిన యెడల సమీపంలోని పోలీస్ స్టేషన్లకు సమాచార ఇవ్వాలని టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేనియెడల 100 కు సమాచారం అందించాల్సిన ఆవశ్యకతను వివరించారు, నాడు మద్యం సిగరెట్టు బానిసలైన యువత నేడు గంజాయి మాదకద్రవ్యాల బారిన పడి మత్తుకు బానిసలు అవుతున్నారని పేర్కొన్నారు, గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు, నగరంలోని టౌన్ టౌన్ ఏసీపి, ఎస్వీ రమణమూర్తి, ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు, నగరంలోని టూ టౌన్ త్రీ టౌన్ ఖానాపూర్ హవేలీ, పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా కళాశాలలో పాఠశాల విద్యార్థులతో కూడిన ప్రదర్శన నిర్వహించి ఆయా ప్రాంతాల్లో కూడా విద్యార్థులనుభాగస్వామ్యం చేసి అవగాహన కల్పించారు, ఇన్స్పెక్టర్లు బొమ్మెర బాలకృష్ణ, జిల్లెల్లమూడీ మోహన్ బాబు, రడం భాను ప్రకాష్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ సాంబశివరావు సబ్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## 58వ డివిజన్ సమస్యలపై తుమ్మల యుగంధర్ కు వినతి



ఖమ్మం కార్పొరేషన్ జూన్ 23 ప్రభాతవార్త రాపర్తి నగర్ 58 వ డివిజన్ గాయత్రి నగర్ కాలనీ రోడ్లు, డ్రైన్స్ , స్ట్రీట్ లైట్స్ , ఇతర సమస్యల గురించి శ్రీ గాయత్రి నగర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో డాక్టర్.తుమ్మల యుగేందర్ ని కలిసి వివరించి మెమొరాండం ఇవ్వడం జరిగింది,దానికి గాను డాక్టర్ తుమ్మల యుగంధర్ సాధ్యమైనంత త్వరగా అన్నీ పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు శ్రీ గాయత్రి నగర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పాశం గోపాల్ వైస్ ప్రెసిడెంట్ తోకల రవికుమార్ , జాయింట్ సెక్రటరీ పినపాక సురేష్ గారువీరబాబు , కలవాల శ్రీనివాసరావు , యలజాల ఆంజనేయులు , జూపూడి సందీప్ పాల్గొనడం జరిగింది.

## ఆరు హామీలు ప్రభుత్వం అమలు చేయాలి

**- పంచాయతీ కార్యాలయాల ముందు బిఆర్ఎస్ నాయకులు నిరసనలు**

పినపాక ప్రభాతవార్త, జూన్ 23:



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి అన్నారు.పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సోమవారం గ్రామ కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో స్థానిక కార్యదర్శులకు పంచాయతీలలో నెలకొన్న సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందిస్తూ,నిరసన తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు పారాధర్శకంగా అందజేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భవాని శంకర్,చింతపంటి సత్యం,సత్తిబాబు, గుమ్మడి గాంధీ, నాగభూషణం,కొండేరు రాము,రవి శేఖర్ వర్మ,పటేల్ భద్రయ్య,కామేశ్వరరావు, బుల్లిబాబు,కాయం శేఖర్,ఇర్ప సాంబ, రామకృష్ణ,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి భవిష్యత్‌కు మార్గం నిర్దేశం చేసుకోవాలి

**- మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23:




విద్యార్థులు మంచి భవిష్యత్‌కు మార్గ నిర్దేశం చేసుకోవాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన సోమవారం స్థానిక జడ్పీ కో-ఏడ్యుకేషన్ హైస్కూల్‌లో మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. మత్తు పదార్థాల వలన ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని ఎంతో మంది యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వాడకం వలన ఎన్నో జీవితాలు నాశనమవుతున్నాయని, సమాజంలో మాదకద్రవ్యాల వాడకాన్ని నిర్మూలించే విధంగా ప్రతిఒక్కరు బాధ్యత వహించాలన్నారు. ప్రధానంగా గ్రామాల్లో, పట్టణ ప్రాంతాలన్ని చోట్ల యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు కలిగి ఉండడం, ఉపయోగించడం నేరం అన్నారు. ఈనెల 26 వరకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీఐ పాటి నాగబాబు, ఎస్సైలు మేడా ప్రసాద్, హెచ్ఎం నాగశ్రీ పాల్గొన్నారు.

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- మణుగూరు బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు కుర్రి, కుంట**

**- మణుగూరులో బీఆర్ఎస్‌పార్టీ ధర్నాలు**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23 :



మణుగూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్, పంచాయతీ సెక్రెటరీలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్‌లు మాట్లాడుతూ.. అడ్డగోలు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజాసమస్యలను పరిష్కరించడంలో పూర్తి నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందన్నారు. సమస్యలను తక్షణమే పరిష్కరించకుంటే పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి 18నెలలు పూర్తైనా స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే నిర్వహించడంలేదన్నారు. ఇప్పటికైనా స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, అడపా అప్పారావు, కంబంపాటి శ్రీను, ప్రసాద్, చెన్నకేశవులు, వెంకన్న, సురేష్, రమ్య, ఉపేంద్ర, సుజాత, గౌసియాబేగం తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- డీసీహెచ్‌వో డాక్టర్ రవిబాబు**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23 :

సీజనల్ వ్యాదులపట్ల అప్రమత్తంగా ఉండాలని డీసీహెచ్‌వో డాక్టర్ రవిబాబు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రికి వచ్చే రోగులపట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. ప్రతిఒక్కరికి మెరుగైన వైద్యసేవలు అందేలా వైద్యులు, సిబ్బంది పనిచేయాలన్నారు. ముఖ్యంగా వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాదులు వచ్చే అవకాశముందని, అందరూ అప్రమత్తతతో ఉండాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, ఆర్ఎంవో డాక్టర్ సాయిమోహన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



**- ఆర్ఎంవోగా డాక్టర్ సాయిమోహన్‌యాదవ్**

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆర్ఎంవోగా డాక్టర్ మార్తి సాయిమోహన్‌యాదవ్‌ను నియమించినట్లు డీసీహెచ్‌వో డాక్టర్ రవిబాబు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మార్తి సాయిమోహన్‌యాదవ్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఆస్పత్రి వైద్యులు సిబ్బంది సాయి మోహన్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం.

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం**

పినపాక ప్రభాతవార్త జూన్ 23:

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పథకంలో 9 వేల కోట్ల రూపాయలు రైతులకు విడుదల చేయడం పట్ల అయన హర్షం వ్యక్తం చేశారు.ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం మాట్లాడుతూ నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నేడు 9:30 గంటలకు మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిధిలోని రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరుకావాలని అయన కోరారు.




## ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్‌ముఖర్జీ వర్ధంతి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23 ః



మణుగూరు మండల, పట్టణ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భారతీయ జనసంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రశాఖ పిలుపుమేరకు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తెలగాని రవికుమార్, సాంబశివరావు, సాయికుమార్, బబ్లూ, శ్రీను, రమేష్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## పగిడేరులో దోమలమందు స్ప్రే

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23 ః



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం పగిడేరు-శాంతినగర్ గ్రామంలో దోమలమందు స్ప్రే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వైద్యసిబ్బంది సీజనల్ వ్యాధులపట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సత్తమ్మ, అరుణ్‌బాబు, రాంప్రసాద్, కృష్ణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఈపీ ఆపరేటర్లకు సీగ్రేడు పదోన్నతుల నోటిఫికేషన్ విడుదల చేయాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఆపరేటర్ల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23 ః

ఈపీ ఆపరేటర్ల సీగ్రేడు పదోన్నతుల కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని, డిక్వాలిఫైడైన ఐదుగురు ఆపరేటర్లకు బ్యాక్ డేట్ ఇచ్చి న్యాయం చేయాలని, స్పెషల్‌గ్రేడు, బీగ్రేడు ఆపరేటర్లకు పదోన్నతి లేఖలు వెంటనే అందజేయాలని కోరుతూ మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో సోమవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు, ఈపీ ఆపరేటర్ల సమన్వయకర్త ఎస్డీ నాసర్‌పాష, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ ధర్నా..

ఇల్లందు టౌన్, జూన్ 23, ప్రభాతవార్త:



మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు దిండిగాల రాజేందర్ లు మాట్లాడారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందన్నారు. నాడు బిఆర్ఎస్ పాలనలో కళకళ లాడిందని, నేడు కాంగ్రెస్ పాలనలో వెలవెల బోతున్నదని విమర్శించారు. మున్సిపాలిటీలో కనీసం వీధి దీపాలు కూడా వెలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డులలో పారిశుద్ధ్య సమస్యలను పట్టించుకోకుండా ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసి మున్సిపాలిటీని భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డులలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజారోగ్యం దెబ్బతినే పరిస్థితి ఉందని తెలిపారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ పాలనలో మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్ లు నిర్వహించి ఎప్పటికప్పుడు సమస్యలను సమీక్షించడం జరిగిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో నిధులు మంజూరు అయ్యి టెండర్లు పిలిచిన పనులను వదిలిపెట్టి, కొత్త పనులకు ప్రపోజల్ పెట్టడం అనేది విడ్డూరంగా ఉందన్నారు. ఆనాడు డి ఎం ఎఫ్ టి నిధుల నుండి దాదాపు రూ.20 కోట్ల నిధులతో ఇల్లందు పట్టణాన్ని సుందరీకరించామని, అటువంటి పట్టణాన్ని నేడు అంధకారంలోకి నెట్టి వేస్తున్నారని విమర్శించారు. వార్డులలో మా ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు నేటికీ విద్యుత్ దీపాలు అమర్చడం లేదన్నారు. కొన్ని కొన్ని వార్డులలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఇల్లందు మంచి నీటి చెరువుతోపాటు, మిషన్ భగీరథ నీళ్లను ప్రతి నియోజకవర్గానికి తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అందించినప్పటికీ ఆ యొక్క నీటిని ప్రజలకు సరఫరా చేయలేకపోతున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయంలో కూడా నిజమైన అర్హులకు మేలు జరగకుండా వారికి అనుకూలంగా ఉన్న వారికే ఇండ్లను మంజూరు చేశారని తెలిపారు. ఇప్పటికైనా ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వార్డులలో నెలకొన్న పారిశుద్ధ్య, వీధి దీపాలు, మంచినీటి సమస్యను పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ మేనేజర్ అంకుశావలీ, ఎంపీడీవో దన్ సింగ్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్లు కటకం పద్మావతి, తోట లలితా శారదా, సామల మాధవి, జేకే శ్రీనివాస్, సంద బిందు, చీమల సుజాత, పాబోలు స్వాతి, వాంకుడోత్ తార, టిబిజికెఎస్ సెంట్రల్ నాయకుడు ఎస్. రంగనాథ్, నాయకులు సిలివేరి సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, కాసాని హరి, వసంతరావు, ఎలమందల వాసు, సామల రవితేజ, కడగంచి వీరస్వామి, సంద ప్రవీణ్, కావేటి రమేష్, పోబోలు మణి కిరణ్, వాంగుడోత్ లాలు, నెమలి ధనలక్ష్మి, కోక్కు సరిత, నారాయణమ్మ, విజయ, వంగ సునీల్, తోటకూర శ్రీకాంత్, సన రాజేష్, చాంద్ పాషా, సర్దార్, సయ్యద్ బాబా, మసూద్ రబ్, మునిగంటి శివ, రామ్ లాల్ పాసి, లలిత్ కుమార్ పాసి, కృష్ణయ్య, గడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతుభరోసా పథకం వానాకాలం 2025-26

కొత్తగూడెం, జూన్ 23 – ప్రభాతవార్త:

రైతు భరోసా పథకంలో భాగంగా జిల్లాలో గత యాసంగిలో ఉన్న పట్టాదారుల సంఖ్య 1,78,545. ఈ వానాకాలంలో కొత్తగా ఇచ్చిన పట్టాదారుల సంఖ్య 1023. గత సీజన్‌లో బ్యాంకు వివరాలు సరిగా లేని పట్టాదారుల సంఖ్య 832. 550 మంది రైతులు గతంలో బ్యాంకు వివరాలు నమోదు చేయని వారు ఉన్నారు. వీటన్నింటిని సరిచేసి అందరికీ రైతుభరోసా పథకాన్ని వర్తించడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు తెలిపారు. వానాకాలం పంటకు సంబంధించి ఇప్పటి వరకు జిల్లాలో 1,80,119 మంది రైతులు ఉన్నారని, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా సేకరించి పోర్టల్‌లో నమోదు చేయడం జరిగిందని, వీటికి సంబంధించి సోమవారం నాటికి 1,78,191 రైతులకు వారి ఖాతాల్లో 318 కోట్ల 36 లక్షల 79 వేల 648 రూపాయలను ట్రెజరీకి పంపడం జరిగిందని చెప్పారు. నెల 22వ తేదీ నాటికి 1,70,764 మంది రైతులు లబ్దిదారులకు రూ.270 కోట్ల 92 లక్షల 33 వేల 145 నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అన్నారు. సోమవారం మరో 5472 మంది బ్దిదారులకు గాను రూ.34 కోట్లు 17 లక్షల 50 వేలు 620 నగదును రైతుల ఖాతాల్లో జమ చేశామని అన్నారు.

# శ్యాంప్రకాష్ ముఖర్జీ వర్ధంతి

రుద్రంపూర్, జూన్ 23 – ప్రభాతవార్త:



ప్రముఖ పార్లమెంటేరియన్ జాతీయవాది మాజీ కేంద్రమంత్రి, జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా చుంచుపల్లి మండలం గౌతమ్‌పూర్ గ్రామంలో సొప్పరి క్రాంతి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగినది, ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ పొన్నగంటి రాజు, బడే రమేష్, స్వప్న, అనిల్, హరీష్, రంజిత్, అజయ్, రవి, ఆశిష్, ప్రియాంక, జయలక్ష్మి, తులసి, జ్యోతి, కల, ఒదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జేసిబి సీజ్

ములకలపల్లి జూన్ 23 ప్రభాతవార్త :

నిబంధనలకు విరుద్ధంగా అటవీ ప్రాంతంలో పని చేస్తున్న జేసిబి ని అటవీశాఖ అధికారులు సీజ్ చేసిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. ములకలపల్లి రేంజర్ రవి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముత్యాలంపాడు బిట్ పరిధిలో పోడు భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా చెట్లను తొలగిస్తున్నాయనే సమాచారం మేరకు దాడి చేసి సంఘటన స్థలంలో పని చేస్తున్న జేసిబి ని అదుపులోకి తీసుకోవడం జరిగిందని విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని రేంజర్ తెలిపారు.

# ఉపాధ్యాయుల శ్రేయస్సే పీఆర్‌టీయూ ధ్యేయం

## - పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పూనెం నర్సయ్య, సీహెచ్.ప్రభాకర్‌రావు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23 ః



ఉపాధ్యాయుల శ్రేయస్సే పీఆర్‌టీయూ ధ్యేయమని ఆ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పూనెం నర్సయ్య, సీహెచ్.ప్రభాకర్‌రావు అన్నారు. సోమవారం వారు మణుగూరులో నిర్వహించిన మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకగూడెం మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ అభ్యర్థి పి.శ్రీపాల్‌రెడ్డికి వ్యతిరేకంగా పనిచేయడంతో గతంలో జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన బి.వెంకటేశ్వరరావు ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దుచేసి అతన్ని పదవి నుంచి తొలగించినట్లు తెలిపారు. సంఘం నియమావళికి వ్యతిరేకంగా ప్రవర్తించిన ప్రధాన కార్యదర్శి బి.రవిని కూడా పదవి నుంచి తొలగించామన్నారు. ఈ క్రమంలోనే పీఆర్‌టీయూ రాష్ట్రశాఖ వారి ఇద్దరి స్థానాల్లో నూతన అడహక్ కమిటీని ఏర్పాటుచేసిందన్నారు. నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా తమతో పాటు జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా భాస్కర్, రవీందర్, జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలుగా కుమారి, కళావతిని రాష్ట్రశాఖ నియమించిందని వారు తెలిపారు. అందరికీ సంఘమే ప్రధానమని, వ్యక్తులు ముఖ్యం కాదని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఈశ్వర్, రామారావు, శ్రీరాములు, దేవేందర్, శ్రీనివాస్, శేఖర్, శ్రీకాంత్, కిషన్, రవి తదితరులు పేర్కొన్నారు.





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు..

## - భూమి పూజలో ఎమ్మెల్యే కోరం

ఇల్లందు, జూన్ 23, ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. మండలంలోని బొజ్జాయిగూడెం, సుదిమల్ల, బాలాజీ నగర్, సుభాష్ నగర్, రాగబోయిన గూడెం గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాన్ని కడుపులో పెట్టుకొని చూసుకునేది కాంగ్రెస్ మాత్రమే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని రానున్న కాలంలో ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు ప్రతి గ్రామంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాంబాబు, నాయకులు పులి సైదులు, మండల రాము, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, తాటి బిక్షం, అరెం కిరణ్, పూనెం సురేందర్, ఆళ్ల నాగేశ్వరావు, కృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



# ప్రభున్వత్వ జారీ చేసే పలు కార్డులపై గిరిజనులకు అవగాహన

ఇల్లందు అర్బన్, జూన్ 23, ప్రభాతవార్త:



ప్రభుత్వం జారీ చేసే వివిధ రకాల గుర్తింపు కార్డుల ఉపయోగాలు వాటి ద్వారా ప్రభుత్వ అందించే పథకాలన్నీ ఏ విధంగా పొందాలని అంశం పైన సోమవారం కొమరారం కొమరారం పంచాయతీలో దర్తి ఆబా జన్ భగీరది అభియాన్ గ్రామసభ నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగాఈ అన్ని రకాల డిపార్ట్మెంట్ ఆధికారులు పాల్గొని గ్రామ సభ నందు షెడ్యూల్ ట్రైబ్స్ కు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, ఉపాధి కార్డు, కిసాన్ క్రెడిట్ కార్డు, ఓటర్ ఐడి కార్డు వలన కలిగి ఉపయోగాలను వారికి తెలియజేశారు.అనంతరం ఈ కార్డులు లేని వాళ్లకు అప్లికేషన్ తీసుకొని మీ సేవా ద్వారా ఆన్లైన్ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కావిడగుండ్లకు బస్ సర్వీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె






అశ్వారావుపేట రూరల్, జూన్ 23 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేట నుండి కావిడగుండ్ల గ్రామానికి నూతనంగా ఏర్పాటు చేసిన బస్ సర్వీస్‌ను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. కావిడగుండ్ల గ్రామానికి బస్ సౌకర్యం లేక మండల కేంద్రం అశ్వారావుపేట రావడానికి ఆ ప్రాంత వాసులు అనేక ఇబ్బందులు పడేవారు. ఈ క్రమంలో గ్రామస్థులు బస్ సౌకర్యం కోసం ఎమ్మెల్యేకు వినతిచేసుకోగా సత్తుపల్లి డిపో ద్వారా కావిడగుండ్ల గ్రామానికి వెళ్ళేందుకు బస్ సర్వీస్‌ను ఏర్పాటు చేయించారు. బస్‌ను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. మా ఊరికి బస్ సర్వీస్ ఏర్పాటు చేసి ప్రారంభించడం పట్ల కావిడగుండ్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబు, మొగళ్ళపు చెన్నకేశవరావు, ప్రమోద్, జేష్ట సత్యనారాయణ చౌదరి, చిన్నంశెట్టి సత్యనారాయణ, వేముల భారతి, మిండ హరి, మణికంఠ, రామారావు, కార్యకర్తలు, ఆర్‌టిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని అడ్డుకున్న గ్రామస్తులు



దమ్మపేట రూరల్ జూన్ 23 ప్రభాతవార్త :

దమ్మపేట బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని ఆర్టిసి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ నిర్మాణంతో బస్టాండు కనుమునుగ అయ్యే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు నిర్మాణ పనులను అడ్డుకున్నారు. 40 ఏళ్ల క్రితం దమ్మపేట అభివృద్ధి కొరకు రవాణా సౌకర్యార్థం ఆనాటి గ్రామ పెద్దలు బస్టాండ్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడం జరిగింది. కానీ నేడు ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని పెట్రోలు బంకుకు అద్దెకి ఇవ్వటం జరిగింది. బంకు నిర్మాణంతో బస్టాండ్ ప్రాంగణం లోనికి ప్రయాణికులు వెళ్లే పరిస్థితి కానీ బస్సులు వెళ్లే పరిస్థితి కానీ లేకపోవడంతో ప్రయాణికుల సౌకర్యార్థం దానంగా ఇచ్చిన బస్టాండు స్థలాన్ని గ్రామ అభివృద్ధి కోసం ఇవ్వామని బంకు నిర్మాణం ఆపాలని గ్రామ ప్రజలందరూ పట్టుబట్టారు. దీనితో సత్తుపల్లి ఆర్టీసీ డిపో డిఎం రాజ్యలక్ష్మి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బస్టాండ్ ప్రాంతాన్ని పరిశీలించారు. వెంటనే బంకు నిర్మాణ పనులను ఆపాలని లేకపోతే గ్రామస్తులు అందరం కలిసి ఉద్యమం చేస్తామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఆర్టీసీ ఎండీ కి గ్రామ ప్రజలు తెలియజేశారు. దీంతో ప్రస్తుతం ఆర్టీసీ బస్టాండ్ లో బంకు నిర్మాణం ప్రస్తుతానికి ఆపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట, జూన్ 23, ప్రభాతవార్త:

రైతుల ఖాతాల్లో పంట సాయంగా ప్రభుత్వం అందించే రైతు భరోసా నిధులు జమ కావడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రం దమ్మపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రాంగణంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు పండిరచే ప్రతి ఎకరాకు రైతు భరోసా అందించిన సందర్భంగా రైతులకు ప్రతి గ్రామంలో పండగ వాతావరణం నెలకొందని అన్నారు. . రైతుల ఖాతాల్లో రైతు భరోసా సొమ్ము జమ కావడంతో రైతులంతా హర్షం వ్యక్తం చేస్తున్న విషయంని గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తెలియచేయాలి అని సూచించారు. రైతులు అభివృద్ధి చెందుతారని, పంటలు బాగా పండుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తూ, వ్యవసాయ రంగం పట్ల తమ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. త్వరలో నియోజకవర్గ పరిధిలో రూ.54 లక్షలతో రైతు పనిముట్లను రైతులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయలేదని, రైతులను ఆదుకునే లక్ష్యంతో అదనపు కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సహకార సంఘం చైర్మన్ ఎల్లిన రాఘవరావు, రైతు సంఘం నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, గుత్తా రాజా, పైడి వెంకటేశ్వరరావు, అత్తులూరి వెంకట రామారావు, కొయ్యల అచ్యుతారావు, కాసాని నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన

దమ్మపేట రూరల్, జూన్ 13 ప్రభాతవార్త :

దమ్మపేట పోలీసువారి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై మందలపల్లి పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదకద్రవ్యాల వారోత్సవాలలో భాగంగా సోమవారం పాఠశాలలో మొక్కలు నాటి, గ్రామస్తులకు, విద్యార్థులకు ఉపాధ్యాయులకు మాదకద్రవ్యాల నిషేధంపై ఎస్సై సాయి కిషోర్ రెడ్డి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ క్లీనింగ్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

అశ్వారావుపేట రూరల్, జూన్ 23 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నూతన మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఇటీవల రూ.15 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఈ అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికై 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ను అమలు చేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న డ్రైనేజీలు శుభ్రపరిచే పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. స్థానిక అధికారులు కార్మికులతో మాట్లాడి పనుల ప్రగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం మురుగు కాలువలు మంచినీటి సరఫరా వీధి దీపాలు అంతర్గత రోడ్ల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు రాకుండా ముందుగా పరిసరాల పరిశుభ్రత కోసం డ్రైనేజీలు శుభ్రం చేయించి దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు అన్నారు. మిగిలిన అన్ని పనులను 100 రోజుల్లో పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక చేపట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

- పలు సమస్యలపై వినతి

దమ్మపేట, జూన్ 23 ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సూచన, నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో గ్రామ పార్టీ శ్రేణులందరూ వారి వారి గ్రామాలలో నెలకొన్న సమస్యలపై పంచాయతీ కార్యాలయ ముందు నిరసన తెలిపి పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలు అందజేశారు. ఈక్రమంలో నాయకులు మాట్లాడుతూ అబద్ధపు, మోస పూరిత వాగ్దానాలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 7టెమ్ పాస్ రాజకీయాలతో ప్రజల జీవితాలతో ఆడుకుంటుందని, ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినప్పటి నాటి నుండి నేటి వరకు గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగళి అనే చందాగా అభివృద్ధి ఉందన్నారు. కనీసం మురికి గుంటల వద్ద బ్లీచింగ్ చల్లే నాథుడు కూడా కరువైనాడని, వర్షాకాలం సీజన్ కావడంతో దోమలు, ఈగలతో ప్రజలు విష జ్వరాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. రాత్రిపూట వీధిలైట్లు కూడా వెలగకపోవడంతో విషపురుగుల బారిన పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిరదన్నారు. రోడ్లన్నీ చెత్తాచెదారులతో నిండి కంపు కొడుతున్నాయని అన్నారు. గతంలో ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం వర్షాకాలం రాగానే పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టి పనులు చేపించేవారన్నారు. వెంటనే గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ మండల కార్యదర్శి దొడ్డా రమేష్, నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, దారా మల్లిఖార్జునరావు, గాజుబోయిన యేసు బాబు, తూత నాగమణి, యార్లగడ్డ శ్రీను, సత్య, నాయకులు జలగం వాసు, రావుల శ్రీనివాసరావు, రావూరి వీరయ్య, అబ్దుల్ జిన్న, పాకనాటి శ్రీను, మాజీ సర్పంచ్‌లు రూప్ సింగ్, సున్నం రాము, ఊకే వెంకటేశ్వరావు, సోయం రాజబాబు, గాజుబోయిన శ్రీనివాసరావు, రాములు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ,మంత్రులకు క్షీరాభిషేకం

దమ్మపేట రూరల్, జూన్ 23 ప్రభాతవార్త :



రైతు భరోసానిధులు రైతులు ఖాతాల్లో జమైన నేపథ్యంలో రైతులందరూ ఆనందం వ్యక్తం చేస్తూ సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు ఆధ్వర్యంలో సోమవారం సొసైటీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రైతులు ఖాతాల్లో నగదు జమ కావడంతో రైతులందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని, వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ నిధులు రైతులకు ఎంతో ఉపకరిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వాసం రాణి, పామాయిల్ రాష్ట్ర రైతు సంఘ నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు దొడ్డ ప్రసాద్, కె.వి. సత్యనారాయణ, గ్రామ అధ్యక్షుడు చినశెట్టి చిట్టిబాబు, మాజీ మండల అధ్యక్షుడు సత్య ప్రసాద్, యువ నాయకులు కాక రమేష్, అత్తులూరి వెంకట రామారావు, పగడాల రాంబాబు, చిన్న శెట్టి యుగంధర్, రావు గంగాధర్ రావు, ఎర్ర వసంతం ,కాసాని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఇందిరమ్మ ఇల్లులు

- లబ్ధిదారులు నిర్మాణ పనులను తక్షణమే చేపట్టండి
- ఐదు నెలల్లో పనులను పూర్తి చేయాలి
- అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఆదర్శం
- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు రక్షణ
- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :



అర్హులైన వారందరికీ ప్రజా పాలన ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసి ఆదుకోవడం జరుగు తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, ఎంపీడీవో జి.రవీందర్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాలోత్ బావ్ సింగ్, గుగులోత్ గబ్రు నాయక్,కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియా కుల హనుమంతరావు అన్నారు.కామేపల్లి రైతు వేదికలో సోమవారం ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.అనంతరం వారు



మాట్లాడుతూ లబ్ది దారులు తక్షణమే పనులను చేపట్టి ఐదు నెలలలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరారు.పనులను పూర్తి చేయని యెడల ఇతరులకు వారి స్థానంలో అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో నే పేదలకు రక్షణ ఉంటుందన్నారు.అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ప్రజా పాలన ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు.తొలుత ఎమ్మెల్యేకు లబ్ధిదారులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు.అభిమానంతో ఎమ్మెల్యే పై పూల వర్షం కురిపించారు.స్థానిక సొసైటీ కార్యాలయం నుండి రైతు వేదిక వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ దమ్మాలపాటి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మాజీ ఎంపీపీలు జరపల లక్ష్మణ్ నాయక్, మాలోత్ సరిరామ్ నాయక్,మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్ల పూడి రాంబాబు,కాంగ్రెస్ నాయకులు కొర్ర రాములు, అజ్మీరా అర్జున్, అజ్మీరా శివ,అరెమ్ రవి,నల్లమోతు వెంకట నరసయ్య, బానోత్ నరసింహా నాయక్,మద్దినేని రమేష్ బాబు,చల్ల మల్లయ్య,జక్కంపూడి వెంకటేశ్వర్లు,మేకపోతు ల మహేష్,శీలం పుల్లయ్య, దేవేంద్ర రామకృష్ణ, దొడ్ల వేణు,మాలోత్ ప్రేమ్ కుమార్,వరికొల్లు సైదులు, అనురాధ,అజ్మీర చిన్ని, అజ్మీర సుశీల బాయ్,అజ్మీర మాన్సింగ్ తదితరులు పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఔదార్యం చాటుకున్న పదో తరగతి పూర్వ విద్యార్థులు

తల్లాడ, జూన్ 23, ప్రభాతవార్త



మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983–84 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థినీ విద్యార్థులు తాము విద్యనేర్చుకున్న పాఠశాలకు హితోధికంగా తమ వంతు కర్తవ్యంగా తెలుగు మీడియంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థినీ విద్యార్థులకు రూ. 10 వేలు అందజేశారు. అలాగే నూతనంగా చేరిన ఆరవ తరగతి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌ను అందజేశారు. అదే విధంగా ప్రాథమిక పాఠశాల గోపాలపేట నందు 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదివిన విద్యార్థినీ విద్యార్థులకు బ్యాగులు, పెన్నులు, స్కేల్స్, రబ్బర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, కారేపల్లి ఎంపిఓ మల్లేల రవీంద్ర ప్రసాద్, పసుమర్తి నాగన్న, దొమ్మల శ్రీను, నున్నా శ్రీను, కూచిపూడి వెంకటేశ్వర్లు, పులి వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల నిరసన

తల్లాడ, జూన్ 23, ప్రభాతవార్త




తల్లాడ మండలంలోని విశ్రాంత ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన తెలిపి తహశీల్దార్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇక నుండి వేతన సవరణ, డిఎల్ ఇవ్వమని పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేయడాన్ని నిరసిస్తూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయం నుండి ప్రదర్శనగా వచ్చి తహశీల్దార్ కార్యాలయం వరకు వచ్చి నిరసన తెలిపి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ దగ్గుల రఘుపతిరెడ్డి, మందేపూడి లక్ష్మయ్య, బి. తిరుపతిరెడ్డి, కె. రామకృష్ణారావు, ఎం. అనసూర్య పాల్గొన్నారు.

## మిర్చి వ్యాపారుల ధర్నా

తల్లాడ, జూన్ 23, ప్రభాతవార్త



మండల పరిధిలోని నరసింహారావు పేట కోల్డ్ స్టోరేజీల వద్ద బిజెపి ఆధ్వర్యంలో వ్యాపారులు ధర్నా నిర్వహించారు. మిర్చి కొనుగోళ్ళు కోల్డ్ స్టోరేజీల వద్దనే జరుగుతుండగా వ్యాపారులు మార్కెట్‌కు సెస్ చెల్లించకుండా అక్రమార్గంలో కొందరు మిర్చిను తరలిస్తుండగా రి కొందరు తక్కువ విలువ మార్కెట్‌కు చెల్లించడంతో మార్కెట్ ఆదాయంకు గండిపడుతుండగా మార్కెట్ కమిటీ అధికారులు వైరా మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోళ్ళు చేయాలని ఇటీవల ఒత్తిడి తీసుకురాగా కొందరు వ్యాపారులు వైరా కాకుండా తల్లాడలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించడం కొంత జాప్యం కాగా సోమవారం మిర్చి వ్యాపారులు పరోక్షంగా కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యాలు మద్దతు తెలపగా ఆందోళన చేయడంతో మార్కెట్ సిబ్బంది అక్కడకు వచ్చి త్వరలోనే తల్లాడలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని అప్పటి వరకు కొనుగోళ్ళు జరుపుకోమని కోరడంతో ఆందోళన విరమించారు.

## గేట్ కారేపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ

కారేపల్లి, జూన్ 23, ప్రభాతవార్త :



సింగరేణి మండలం గేట్ కారేపల్లి పంచాయతీలో సోమవారం 19 మంది లబ్దిదారులకు ఇండ్ల మంజూరి పత్రాలను హౌసింగ్ ఏఈ నాగేంద్రబాబు పంచాయతీ కార్యదర్శి కే అనుష ల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్దిదారులు ప్రభుత్వ నియమనిబంధన ప్రకారం ఇల్లు నిర్మాణం చేపట్టాలని వర్షాకాలం వస్తున్నందున త్వరగా ఇండ్లు శంకుస్థాపన చేసి పూర్తి చేయాలన్నారు. నిర్మించుకున్నటువంటి వారికి నాలుగు విడతలుగా ప్రభుత్వం వారి ఖాతాలలో డబ్బులు జమ చేస్తుందని మొత్తం ఐదు లక్షల రూపాయలను ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తుంది. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకొని త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు నూకల రాములమ్మ, పొన్నం నాగమణి, మర్రి ఆనందరావు, గ్రామస్తులు సాయిని తిరుపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, బానోతు నాగార్జున్, సాయిని నరసింహారావు, గుజ్జర్లపూడి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్

కామేపల్లి,జూన్ 23 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని బిఆర్ ఎస్ జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసా ద్ నాయక్, మండల నాయకులు ఆదూ రి ప్రసాద్ ఆరోపించారు.సోమవారం కామేపల్లి మండలం కొమ్మినేని గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలపై పంచాయితీ కార్యదర్శి శంకర్ కి లిఖిత పూర్వకంగా వినతిపత్రం అందజేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళు,నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు.అలాగే డ్రైనేజీ,సీసీ రోడ్లను నిర్మించాలని కోరారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి, ఎన్నికలకు ముందు అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ధారావత్ నాగేశ్వరరావు, బానోత్ గోపీచంద్, ధారావత్ సొట్టు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 నాటికి భూ భారతి సమస్యలు పరిష్కారం

- తహశీల్దార్ వి. సురేష్‌కుమార్

తల్లాడ, జూన్ 23, ప్రభాతవార్త :



ఆగస్టు 15 నాటికి భూ భారతి గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని తహశీల్దార్ వి.సురేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం రైతులు దరఖాస్తులు తీసుకుని రాగా వాటినుద్దేశించి మాట్లాడుతూ ఇటీవల గ్రామసభల్లో అర్జీలు చేసుకున్న రైతులు అర్హులైతే 15 వరకు సమస్యలు పరిష్కారమయ్యే అవకాశాలున్నాయని, అదే సమస్యపై మరోసారి దరఖాస్తు అవసరం లేదని అన్నారు. రైతులు కూడా అప్పటి వరకు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ స్టాలిన్, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్‌లను గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులు ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు.

## చల్లా కృష్ణయ్యకు నివాళులు

తల్లాడ, జూన్ 23, ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చల్లా కృష్ణయ్య చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. సోమవారం దశదిన కర్మ కావడంతో మండల బిజెపి అధ్యక్షుడు చల్లా నాగులును పరామర్శించారు.

# నేడు సత్తుపల్లి నియోజకవర్గంలో రైతువేదికల్లో సంబరాలు జరుపుకుందాం...

## - ఎమ్మెల్యే డాక్టర్ మట్ట

సత్తుపల్లి జూన్ 23 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో రైతులకు రైతు భరోసా ఎకరానికి 6,000 చొప్పున బ్యాంక్ ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా మంగళవారం నాడు సాయంత్రం 4:30 గంటలకు సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు తల్లాడ మండలాల్లోని అన్ని రైతు వేదిక కేంద్రాలు వద్ద రైతు సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు హాజరై రైతు సంబరాలు జరుపుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద విజయ్ కుమార్లు సోమవారం పత్రికల ద్వారా పిలుపునిచ్చారు. ఆడిన మాట తప్పకుండా రైతులకు అన్ని విధాలుగా మేలు చేస్తున్నామని ఎమ్మెల్యే దంపతులన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి సంబరాలు ఘనంగా జరుపుకోవాలని అని ఎమ్మెల్యే దంపతులు పిలుపునిచ్చారు.

# జిల్లా కేంద్రంలో ఒలంపిక్ డే రన్ 2025 (ర్యాలీ)

## - పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యేలు

కొత్తగూడెం, జూన్ 23 - ప్రభాతవార్త:

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన, క్రీడల కార్యాలయం, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఒలంపిక్ డే రన్ 2025 నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం రైల్వే స్టేషన్ నుంచి ప్రకాశం స్టేడియం వరకు ఒలంపిక్ టార్చ్ (జ్యోతి)ని కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులు వెలిగించారు. రాబోయే రోజుల్లో జిల్లా కేంద్రంగా 50 ఎకరాల్లో అన్ని హంగులతో కొత్త స్టేడియంను నిర్మాణం చేస్తామని అన్నారు. సీఎం కప్ 2024 ఓవరాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీ మన జిల్లాకు దక్కడం ఆనందంగా ఉందని అన్నారు. క్రీడాకారులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి, ఎసేజీఎఫ్ సెక్రటరీ నరేష్, క్రీడా సంఘాల ప్రతినిదులు నాగ సీతారాములు, యుగేందర్‌రెడ్డి, మహిధర్, వైవీ రావు, కాశీ హుస్సేన్, రమేష్, ఉదయ్, నిరంజన్, మొగిలి, నభి, కల్యాణ్, నాగేందర్, మల్లికార్జున్, క్రీడాకారులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.





# మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన వారోత్సవాలు...

## - జిల్లా అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన

కొత్తగూడెం, జూన్ 23 - ప్రభాతవార్త:

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేకంగా వారోత్సవాలు భాగంగా ఈనెల20 నుండి 26 వరకు మిషన్ పరివర్తన , నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ వేణుగోపాల్, లోకల్ బాడీస్ విద్యాచందన ముఖ్య అతిథులుగా హాజరై ఈ కార్యక్రమం గురించి తెలిపారు. ఐడిఓసి కార్యాలయం నందు జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనిన అధ్యక్షతన జిల్లా అధికారులు, లైన్ డిపార్ట్మెంట్స్ పాల్గొనడం జరిగింది. మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు మాదకద్రవ్యాలు ఆరోగ్యాన్ని మాత్రమే పాడు చేయవు అవి మీ సామర్థ్యాన్ని నశింపజేస్తాయి .మాదకద్రవ్యాల పై విద్యార్థులకు, యువకులకు జిల్లా నందు అవగాహన కార్యక్రమాలు చేపట్టి పాఠశాలల్లో కళాశాలలో మాదకద్రవ్యాలపై వాటి వినియోగం ప్రభావం దుష్ఫలితాలు విరివిగా ప్రచారం చేయాలని యువత మాదకద్రవ్యాలకు లోను కాకుండా చూసే బాధ్యత ప్రతి వారిపై ఉన్నదని తెలిపారు. మాదకద్రవ్యాలకు బానిసలైన వారికి జిల్లా నందు డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ దక్షిత ఫౌండేషన్ వారి ద్వారా భద్రాచలం లో ఏర్పాటు చేయబడిందని ఎవరైనా బాధితులు ఉన్నట్లయితే వారికి సూచనలు సలహాలు, మందులు ఇచ్చి వారిని మత్తు నుండి దూరం చేయడానికి ప్రయత్నిస్తారు. జిల్లా నందు హాట్ స్పాట్ సెంటర్లను గుర్తించి అక్కడి నుండి మత్తు పదార్థాలు ఇతర ప్రాంతాలకు రవాణా కాకుండా చూసే బాధ్యత పోలీసులకు, ఎక్సైజ్ వారికి కాకుండా అరికట్టాల్సిన బాధ్యత పౌరులుగా ప్రతి ఒక్కరి పై ఉందని ఈ సందర్భంగా



తెలియ జేశారు. బానిసలైన వారి వివరాలను టోల్ ఫ్రీ నెంబర్ 14446 కి సమాచారాన్ని అందిస్తే సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం ఆరోగ్యంపై ప్రభావాలు ˇపోస్టర్లను ఈ సందర్భంగా విడుదల చేశారు .ప్రతి పాఠశాల , కళాశాల నందు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డ్రగ్ ఫ్రీ జిల్లాగా తయారు చేయడంలో ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనిన , రెవిన్యూ డివిజన్ అధికారులు మధు, దామోదర్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి భాస్కర్ నాయక్ , జిల్లా విద్యా శాఖాధికారి వెంకటేశ్వర చారి , జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి వెంకటేశ్వర్లు ,ఎస్సీ వెల్ఫేర్ అనసూయ, బీసీ వెల్ఫేర్ ఇందిరా మైనార్టీ వెల్ఫేర్ సంజీవరావు , ఎక్సైంజ్ పోలీస్ సిఐ కరంచంద్ , వరప్రసాద్ ,నరేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు, యువత మత్తుకు బానిసలు కావొద్దు

## - కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

కొత్తగూడెం క్రైం, జూన్ 23 - ప్రభాతవార్త:

అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 20 నుండి 26వ తేదీ వరకు అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు పాతకొత్తగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అవగాహన సదస్సులో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ పాల్గొని మాట్లాడారు. అనంతరం వన్‌టౌన్ సీఐ కరుణాకర్, త్రీటౌన్ సీఐ శివప్రసాద్‌లతో కలిసి డీఎస్పీ మొక్కలు నాటారు. విద్యార్థులను



ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుకొని వారి భవిష్యత్తును మార్గ నిర్దేశం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మున్సిపాలిటిలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం...

## - పరిశీలించిన డాక్టర్ మట్ట...

సత్తుపల్లి జూన్ 23 ప్రభాతవార్త :



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వీధులలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణంలోని జేవిఆర్ పార్క్ ఎదురుగా ఉన్న డబల్ బెడ్ రూమ్ వీధుల్లో, జంగాల కాలనీ కృషి బైపాస్ రోడ్డు నందు, ఏం సూర్ రోడ్ లో డబుల్ బెడ్ రూమ్ రోడ్లు, డ్రైనేజీ, వ్యవస్థ శుభ్రం చేయకుండా ఉండేటప్పటికీ మురుగునీరు కాలవలనీరు ఇల్లు నుంచి వచ్చే నీరు వర్షాల సమయంలో వచ్చే నీరు రోడ్లపై పారుతూ డ్రైనేజీలో నిల్వ ఉండటం వల్ల ప్రజలు పడుతున్న అవస్థలు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో సోమవారం పైన తెలిపిన వీధుల్లో డాక్టర్ మట్ట పరిశీలించారు. పైన తెలిపిన వీధుల్లో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థని శుభ్రం చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని మున్సిపల్ కమిషనర్ నరసింహకు డాక్టర్ మట్టా దయానందు సూచించారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మున్సిపల్ ఏఈ సురేష్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, పార్టీ టౌన్ అధ్యక్షుడు గాదే చెన్నారావు, నరుకుల్ల అప్పారావు, ఎండి కమల్ భాష, మున్సిపల్స్ సిబ్బంది పార్టీ నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.

# మాస శివరాత్రి త్రయోదశి సందర్భంగా ప్రత్యూష కాలంలో ప్రత్యేక పూజలు

కల్లూరు, జూన్ 23, ప్రభాతవార్త:



మాస శివరాత్రి త్రయోదశి సందర్భంగా ప్రత్యూష సమయంలో ఏకకాలంలో శివునికి నందీశ్వరునికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి మాసంలో త్రయోదశి రోజున శ్రీశైలం మల్లిఖార్జున స్వామి ఆలయంలో నిర్వహించినట్లుగా కల్లూరు కాశ్మీర మహాక్షేత్రం నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు. ఏకకాలంలో ప్రత్యూష కాలంలో పంచామృతాలతో భక్తులు స్వయంగా నందీశ్వరునికి, శివునికి అభిషేకాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఆలయ అర్చకులు సురేష్ శర్మ, శివకృష్ణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

**- బిజెపి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నున్నా రవికుమార్ వెల్లడి**



**నేలకొండపల్లి జూన్ 23 ప్రభాతవార్త:**

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని బిజెపి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నున్నా రవికుమార్ వెల్లడించారు. సోమవారం ముఠాపురం గ్రామం నందు బిజెపి పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడు కట్ట అప్పారావు ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నున్న రవికుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కను నాటారు. ఈ సందర్భంగా నున్నా రవికుమార్ మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆలోచన విధానం, ఏకాత్మత, మానవతావాదం అనే నినాదం బిజెపి పార్టీ ఆచరిస్తుందని ఆయన చెప్పారు. ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం ఒకే ప్రధాని ఉండాలని ఉద్యమ చేసి శ్యాం ప్రసాద్ ముఖర్జీ జైలుకు వెళ్లి బలిదానం అయ్యాడని ఆయన చెప్పారు. ఆనాటి జనసంఘ్ ద్వారా వినిపించిన ఆ సిద్ధాంతాన్ని నేడు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పూర్తిగా అమలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు, బుజ్జగింపు రాజకీయాలతో దేశానికి ప్రమాదం చేకూర్చారని ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీకి ప్రజలు పట్టం కట్టనున్నారని, ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి హట్యానాయక్, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు రవి రాథోడ్ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలకు రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేసిన ఏఎంసీ చైర్మన్

**నేలకొండపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :**



ఇటీవల నేలకొండపల్లి, చెన్నారం, ముఠాపురం, బుద్ధారం, చెరువు మాదారం, అజయ్ తండా, నాచేపల్లి, మంగాపురంతండా, బోదులబండ, అనాసాగరం, సర్దేపల్లి గ్రామాల్లో పలు కారణాలతో మృతి చెందిన వారి మృతులను పురస్కరించుకుని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహకారంతో ఒక్కో కుటుంబానికి పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయంగా మంజూరు చేశారు. ఈ నగదు ఆర్థిక సహాయంను ఆయా గ్రామాలలోని మృతుల కుటుంబాలకు సోమవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అందజేశారు. మృతుల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నెల్లూరు భద్రయ్య, చింతనిపు సైదులు, మస్తాన్, ఎల్లయ్య తోపాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**- మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి వెల్లడి**



**నేలకొండపల్లి జూన్ 23 ప్రభాతవార్త:**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి వెల్లడించారు. సోమవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం నందు నేలకొండపల్లి గ్రామంకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా ఐకమత్యంతో అందరు కలిసి పని చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళి విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వంగవీటి నాగేశ్వరరావు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, మైసా శంకర్ ,గుండా బ్రహ్మం, గుడిపాటి ముక్కంటి, చెరుకూరి వీరభద్రం , కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, కొండబాల రాంబాబు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కుక్కల హనుమంతరావు, ఐతనబోయిన శ్రీనివాసరావు,, చెరుకు రంగయ్య, మామిడి సుభద్ర , పొన్నగాని రాంభాస్కర్, కొమ్మరబోయిన సీత, చిట్టెంశెట్టి వెంకటేష్, కైలాసపు వెంకటేష్, ఆత్మూర్ గోవిందు, పొట్ట పింజర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల నిర్వహణపై ప్రజావాణిలో ఫిర్యాదు

**- అస్తవ్యస్థంగా అంగన్వాడీ కేంద్రాలు**

**- బీజేపీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**



**కూసుమంచి, జూన్ 23 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మార్వో రవి కుమార్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. మంత్రి పొంగులేటి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ చిన్న పిల్లల, బాలింత, మహిళల, గర్భిణీ స్త్రీలు పట్ల శాపంగా మారింది. యే ఏరియాకు అనుగుణంగా ఆ ఏరియాలో ఉంచవలసిన అంగన్వాడీ కేంద్రాలు అన్ని ఒక దగ్గరకు చేర్చి గత పాలకులు నిర్లక్ష్యం కారణంగా చిన్న పిల్లలకు బాలింతలకు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు శాపంగా మారిందని తెలియజేశారు. ఏకంగా ఒకే గదిలో రెండు అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయి అని, ఇదీ ఐసీడీఎస్ నిర్లక్ష్య ధోరణిని తెలియచేస్తుంది అని చెప్పటం జరిగింది. అదేవిధముగా మండలకేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నూతన అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయాలని పేర్కొన్నారు. నిర్లక్ష్యానికి చిరునామా మంత్రి నియోజకవర్గమే అని ఎద్దేవా చేశారు. కూసుమంచి మండలకేంద్రంలో ఉన్న నాలుగు అంగన్వాడీ కేంద్రాలలో మూడుకేంద్రాలు ఒకేచోట ఉన్నాయి. అంతేగాక గందరగోళంగా రెండు కేంద్రాలు ఒకే గదిలో నిర్వహిస్తున్నారు. అంటే అధికారులు బాధ్యత రాహిత్యం, ప్రభుత్వ పరిపాలన ఎంత సమర్థవంతంగా పనిచేస్తుందో తెలియచేస్తుంది. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఎటువంటి మార్పు లేదు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం, ఇదేనా ప్రజా పరిపాలన దూరంగా ఉండటం వల్లన ఎండకు, వానకు ప్రతి రోజూ పిల్లలను పంపించటం ఇష్టం లేక విద్యార్థుల సంఖ్య నామ మాత్రంగా ఉందన్నారు. గత విద్యా సంవత్సరం లోనే ప్రైమరీ స్కూల్, అంగన్వాడీల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది అని చెప్పినా ప్రభుత్వ వైఖరిలో మార్పు లేకపోవడం విచారకరం అన్నారు. వినతిపత్రం అందచేసిన వారిలో పార్టీ నాయకులు మంద చంద్రశేఖర్ గౌడ్, పిట్టల వేణు, అడేపు మధు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన పేదల ప్రభుత్వం..

**- జీళ్ళచెరువులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు**

**కూసుమంచి, జూన్ 23 (ప్రభాతవార్త) :**



కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల ప్రభుత్వం..పేద ప్రజల సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేసింది.. అనేక పథకాలు ప్రజల మనసులను గెలిచి, స్థిరస్థాయిగా నిలబడిందని కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య అన్నారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా సోమవారం నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, లబ్ధిదారులందరూ నిర్మాణం చేసుకోవాలని కోరారు. ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని, రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల పవన్ రెడ్డి, కత్తి వెంక టేశ్వర్లు, గ్రామస్తులు, వెంకటనర్సయ్య, వెంకటేశ్వర్లు హాజరైయ్యారు.

## పల్లెపల్లెకు ఆర్టీసీ ప్రయాణ సేవలను విస్తరిస్తాం

**- పాల్వంచ-ఉల్వనూరు ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే**

**కొత్తగూడెం, జూన్ 23 - ప్రభాతవార్త:**

మారుమూల ప్రాంతాలకు సైతం ఆర్టీసీ ప్రయాణ సేవలను విస్తరిస్తామని, పల్లెపల్లెకు ఇక నుంచి బస్సు వస్తుందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ నుంచి ఉల్వనూరు వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులను సోమవారం ఆయన ప్రారంభించారు. అధికారులు, స్థానికులతో కలిసి ఆయన బస్సులో ప్రయాణించారు. మారుమూల ప్రాంతాల ప్రజలు సరైన రవాణా సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులను తీర్చేందుకు ఈ బస్సు సర్వీసులు ఎంతో దోహదపడతాయని అన్నారు. మారుమూల గ్రామాల రోడ్ల సమస్యలను కూడా పరిష్కరిస్తానని చెప్పారు. ప్రజారవణా ఆర్టీసీని ప్రజలందరూ ఆదరించాలని కోరారు. ఈ గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని కల్పించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. హర్షం వ్యక్తం చేశారు.



# సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**హాట్ స్పాట్ లలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు**

**ప్రతి రోజూ పిల్లలకు పాఠశాల ప్రేయర్ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన**

**సీజనల్ వ్యాధుల నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, జూన్ 23, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నాడు, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సీజనల్ వ్యాధుల నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అధికంగా గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో వచ్చే అవకాశం ఉందని, వీటి నియంత్రణకు ప్రణాళిక ప్రకారం పని చేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు అధికంగా అవగాహన లేకుండా ఉండడం వలన, సరైన పారిశుధ్యం లేని ప్రాంతాలలో అధికంగా వస్తుంటాయని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధులను పూర్తి స్థాయిలో నియంత్రించగలమని అన్నారు. చికిత్స కంటే, నివారణ ఎంతో మేలని కలెక్టర్ అన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించక పోవడం వల్ల డయేరియా అధికంగా వస్తుందని, ఇది పిల్లలకు తొందరగా అటాక్ అవుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి., సబ్ సెంటర్ ల వద్ద అవసరానికి మించి 10 శాతం బఫర్ స్టాక్ తో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజూ ఉదయం ప్రేయర్ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో దీనిపై చర్చ పెట్టాలని అన్నారు.

గత సంవత్సరం అధికంగా కేసులు నమోదైన ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా ఎంపిక చేసి అక్కడ ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల వద్ద ఎటువంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరగకుండా స్పెషల్ శానిటేషన్ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు స్టాక్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని, తక్కువ ఉంటే వెంటనే దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. డెంగ్యూ వైరస్ సాంపిల్స్ టెస్టింగ్ విస్తృతంగా చేయాలని అన్నారు.

లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఆసుపత్రులలో టెస్టింగ్ చేయాలని, ప్రతి ఏరియా ఆసుపత్రి, పి.హెచ్.సి వద్ద అవసరమైన కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, కార్పోరేషన్ లో ప్రత్యేక పారిశుధ్య చర్యలను ప్రతి వారం వర్షా కాలం సీజన్ ముగిసే వరకు చేయాలని అన్నారు.

ప్రతి శుక్రవారం ఇంటింటికి వెళ్లి నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పారిశుద్ధ్య జాగ్రత్తలు పాటించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పాత కూలర్లు, కొబ్బరి బోండాలు, పగిలిన కుండలు, ఉపయోగం లో లేని పాత్రలు, టైర్ లలో నీరు నిల్వ ఉండకుండా చూసు కోవాలని, సీజనల్ వ్యాధులను గత ఏడాది నుంచి ఇప్పటికి ఎంత తగ్గించామనే అంశం పై మన పని తీరు ఆధారపడి ఉంటుందని అన్నారు. సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. హాస్టల్స్, కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలల్లో మూడు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని అన్నారు. 7, 8 వ తరగతి పిల్లలతో సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, జూన్ 23 ప్రభాత వార్త :**



ప్రజావాణి అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఖమ్మం పట్టణం పంపింగ్ వెల్ రోడ్డు గ్రీన్ మార్కెట్ ప్రాంతానికి చెందిన కొప్పు ప్రభావతి, కొప్పు పద్మావతి, కొప్పు సంపత్ కుమార్ లు 30వ డివిజన్ సర్వే నెంబర్ 135, 136 లో తమ ముగ్గురికి 4716 చదరపు గజాల స్థలం ఉందని, ఇందులో 616 గజాలు నగర పాలక సంస్థ ఆక్రమించి పార్క్ కట్టారని, తమ భూములు తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ఖమ్మంకు రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చింతకాని గ్రామానికి చెందిన పి. జగన్నాథం తాను నిరుపేద దివ్యాంగుడినని, తనకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన సి.హెచ్. రామారావు సర్వే నెంబర్ 220 నందు 2 ఎకరాల 27 గుంటల వ్యవసాయ భూమి ఉందని, దీనిని కాలువ అలైన్మెంట్ కోసం సేకరణ చేశారని, మారిన అలైన్మెంట్ ప్రకారం ఒక ఎకరం 20 గుంటలు మాత్రమే స్వీకరించారని, సేకరించిన భూమిలో ఒక ఎకరం 7 గుంటల భూమి మిగిలిందని, దీనిని తిరిగి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించి నివేదికను 7 రోజులలో అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కొణిజర్ల మండలం బొట్లకుంట గ్రామానికి చెందిన గుర్రం అమృతమ్మ తన భర్తకు అంగవైకల్యం ఉందని, తాము చాలా పేదరికంలో ఉన్నామని, తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో సిహెచ్. స్వామి, పాల్గొన్నారు.

# గిరిజనులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

**మోటా స్పెషలాఫీసర్ సుభాష్**

**ములకలపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :**

మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ (మోట) స్పెషల్ ఆఫీసర్ సుభాష్ అన్నారు. సోమవారం ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామంలో ఏర్పాటుచేసిన ధర్తీ ఆభజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలు మరియు గిరిజన రైతులు విద్యార్థినీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే మారుమూల ప్రాంతాలలో నివసించే గిరిజనులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు పొందడానికి తప్పనిసరిగా వ్యక్తిగత గుర్తింపు కార్డులు



అవసరమని, అందుకు ధర్తీ ఆభాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన కార్యక్రమంలో వివిధ రకాల గుర్తింపు కార్డులు అందించడానికి అన్ని శాఖల అధికారులు మీ గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నందున గిరిజన కుటుంబంలోని ప్రతి ఒక్క సభ్యుడు తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకొని గుర్తింపు కార్డులు పొందాలని అన్నారు. కొండరేడ్ల గిరిజన గ్రామాలలో పి యం జన్మన్ పథకము ద్వారా వివిధ రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, ముఖ్యంగా గిరిజన రైతుల కొరకు కరెంట్, బోరు, మోటార్లు మరియు నిరుద్యోగ కొండరెడ్ల యువతీ యువకులకు సబ్సిడీతో ఉపాధి పొందడానికి వివిధ పథకాలు అందిస్తున్నామని అలాగే కొండరెడ్ల గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, అందరూ తప్పనిసరిగా మీకు ఇష్టమైన పథకాలను తీసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. గిరిజన విద్యార్థినీ విద్యార్థుల కొరకు ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలలు నెలకొల్పడం జరిగిందని తప్పనిసరిగా గిరిజనులు విద్యార్థులు అందరినీ ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల్లో చేర్పించి వారి విద్యాభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. అనంతరం ఈఎంఆర్ స్ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను విద్యార్థులకు వారికి అర్థమయ్యే రీతిలో బోధిస్తున్నది లేనిది తెలుసుకొని పిల్లలను పాఠశాలల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రేవతి, నాయబ్ తహశీల్దార్ భాగ్యలక్ష్మి ్మ, ఏవో అరుణ్ బాబు, సున్నం రాంబాబు, ఎస్ఓ భాస్కరన్, గిర్ధవర్ భద్రు నాయక్, ఏఈలు ఘఫుర్, సురేష్ బాబు, వర ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : ఏన్కూర్, ఖమ్మం అర్బన్, కల్లూరు రూరల్
భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ, టేకులపల్లి, ఇల్లందు రూరల్, సుజాతనగర్

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## మాకు న్యాయం చేయాలి

### - మణుగూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద రెండు గ్రామాల ప్రజలు ఆందోళన



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23 :**

మా గ్రామాల సంగతి తేల్చాకే మణుగూరుఓసీ విస్తరణ పనులు చేపట్టాలని, మాకు అన్నిరకాలుగా న్యాయం చేయాలని కోరుతూ మణుగూరు మున్సిపాలిటీలోని రాజుపేట, విఠల్‌రావునగర్ గ్రామాల ప్రజలు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. తొలుత మణుగూరు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మా ప్రాణాలు కాపాడండంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జా సదానందం, ఐతనబోయిన వెంకన్న, మందా కృష్ణ, రామకోటి, వీరమల్లు, సుజాత, అనిత, స్వరూపా, వెంకటేశ్వర్లు, సతీష్, సంపత్, శ్రీను, వెంకట్, రాములు, లాలయ్య, ఉమ, గణేష్, పూర్ణ, ప్రభాకర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నకిలీలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### - డివిజన్‌స్థాయి సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు నర్సింహారావు



**చుంచుపల్లి, జూన్ 23 - ప్రభాతవార్త:**

ఎరువులు, పరుగులుమందుల వ్యాపారులు నకిలీలు,కాలం చెల్లిన వాటిని రైతులకు అంటగడితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు నర్సింహారావు హెచ్చరించారు. మండలంలోని ప్రశాంతినగర్ రైతు వేదికలో కొత్తగూడెం డివిజన్ స్థాయి ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు కొనుగోలు చేసే డీలర్లు అందరికీ, ఆరు మండలాల వ్యవసాయ అధికారులతో మీటింగ్ నిర్వహించారు. డీలర్లు అందరూ విధిగా స్టాక్ బోర్డులు, రిజిస్టర్లు, ఇన్‌వాయిస్‌లు రైతువారి సేల్స్ రిజిస్టర్లు ఖచ్చితంగా ప్రదర్శించాలని, రైతులకు విధిగా బిల్లులు నిర్దేశించాలని అన్నారు. దుకాణాల్లో ఎలాంటి సరైన లేబుల్స్ కానీ, లూస్ విత్తనాలు కానీ, కాలం చెల్లిన మందులు ఉండరాదని నిర్దేశించారు. ఈ సమావేశంలో డివిజన్‌లోని వ్యవసాయ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ వినతి

**చుంచుపల్లి, జూన్ 23 - ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశానుసారం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రివనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, బాబుక్యాంప్ మాజీ ఎంపీటీసీ కూసన వీరభద్రం ఆధ్వర్యంలో బాబుక్యాంప్ పంచాయతీ కార్యదర్శి సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హత కలిగిన ప్రతీ పేదవాడికి మంజూరు చేయాలని, సైడు కాలవలో చెత్తా చెదారం పిచ్చిమొక్కలు వెంటనే తొలగించి బ్లీచింగ్ పౌడరు చల్లించాలని, మంచినీటి బావులు నీటి నిల్వ ఉన్నచోట తక్షణమే బ్లీచింగ్ పౌడర్ చల్లించి, వీధిలైట్లు వెంటనే వేయించాలి తదితర అనేక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పాలనను గాలికి వదిలి అబద్దాలతో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి ప్రజల జీవితాలతో ఆడుకుంటూ టైం పాస్ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ప్రస్తావించటం జరిగింది. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు మెంబర్ ఎలదండి సదా మోహన్, పెయింటర్ రవి,దీపక్ మరియు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాస్టర్ ఈకేలో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన

**చుంచుపల్లి, జూన్ 23 - ప్రభాతవార్త:**



చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలో ఉన్నటువంటి మాస్టర్ ఈకే విద్యాలయంలో చుంచుపల్లి పోలీసుల ఆధ్వర్యంలో మొక్కలు నాటి విద్యార్థులకు, ప్రజలకు మాదకద్రవ్యాలపట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చుంచుపల్లి సీఐ బి.రవికుమార్ మాట్లాడుతూ... మత్తుపదార్థాలు తీసుకోవడం వల్లదేశంలో యువత, ప్రజలు తమ ఆరోగ్యాన్ని నష్టపోయి కుటుంబాలకుదురమయిపెడదారినిన పడుతున్నారు, ఈ మత్తుపదార్ధాలను తీసుకోవడంవలననే దేశానికి కావల్సిన యువత తెలివి తేటలు నిర్వీర్యం అవుతున్నాయన్నారు.ఈకార్యక్రమంలో చుంచుపల్లి హెడ్ కానిస్టేబుల్ శివాజీ, పోలీస్ సిబ్బంది,పాఠశాల, విద్యార్థులు యాజమాన్యం, ప్రజలు పాల్గొన్నారు.

## సీఎంతో ముఖాముఖి కార్యక్రమంలో రైతులంతా పాల్గొనాలి

### - కామేపల్లి ఏవో బి.తారా దేవి



**కామేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి,కొమ్మినే పల్లి,పాత లింగాల రైతు వేదిక లలో మంగళవారం సాయం త్రం 5 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు భరోసా పొందిన లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చే ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి సోమవారం తెలిపారు.రైతు భరోసా పథకంలో భాగంగా 202526 వానాకాలం సీజన్ కు సంబంధించి వ్యవసాయ పెట్టుబడి సహాయం పొందిన రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ మేరకు ప్రచారం నిర్వహించి రైతులను చైతన్యపరిచినట్టు తారా దేవి తెలిపారు.

## కామ్రేడ్ భూక్యాను పరామర్శించిన సిపిఎం నాయకులు



**కొణిజర్ల జూన్ 23 ప్రభాతవార్త:**

సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ భూక్యా వీరబద్రం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం,తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా సోమవారం కొణిజర్ల మండలం చిన్నమునగాల గ్రామానికి చెందిన సిపిఎం నాయకుల బృందం భూక్యా స్వగృహం వైరా వెళ్లి పరామర్శించినారు, అనంతరం రోడ్డు ప్రమాదానికి గల కారణం అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకొని, ప్రజా క్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భూక్యా మాట్లాడుతూ త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధపడాలని సించించారు. పరామర్శించిన వారిలో సిపిఐ(ఎం) పార్టీ చిన్న మునగాల గ్రామ శాఖ సెక్రెటరీ కామ్రేడ్ చింతనిప్పు నరసింహారావు, గుడిమల్ల దానేష్, పాపగంటి నాగేశ్వరరావు, పాపగంటి ఆశీర్వాదం, కంపసాటి శివ రామకృష్ణ, పాపగంటి కోటేశ్వరరావు, పాపగంటి వెంకటలక్ష్మి తదితరులు ఉన్నారు.

## సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలి

### - లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు చేపట్టాలి

### - మాజీ సర్పంచ్ ఇందిరా జ్యోతి



**కారేపల్లి జూన్ 23 ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు తమ సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేయాలని విశ్వనాథపల్లి మాజీ సర్పంచ్ ఇందిరా జ్యోతి ఎస్ కే సైదులు అన్నారు. మండల పరిధిలోనివిశ్వనాథపల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలను గ్రామపంచాయతీ కార్యదర్శి మద్దెల వెంకటేష్ తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు మాజీ సర్పంచ్ ఇందిరా జ్యోతి ఎస్ కే సైదులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసిన వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారులు అప్పులు చేయకుండా మంజూరైన పైకంతో నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

### - మృతి చెందిన అంగన్వాడి టీచర్ మహబూబి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

### - గాయపడిన హెల్పర్‌కు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - టీచర్లకు అందుబాటులో ప్రాజెక్టు కార్యాలయం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి



**కామేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :**

కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వా డీ టీచర్లు,హెల్పర్లు సోమవారం ధర్నా ని ర్వహించారు.ప్రాజెక్టు పరిధిలోని అంగన్వా డీ టీచర్లు,హెల్పర్లు భారీగా పండితాపు రంలోని ప్రాజెక్టు కార్యాలయం వద్దకు వెళ్లి రెండున్నర గంటల పాటు ధర్నా నిర్వహిం చారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సింగరేణి మండలం గాదె పాడు కు చెందిన షేక్ మహబూబి కుటుంబాని కి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న హెల్పర్ కు మెరుగైన వైద్య సేవలను అందించా లని,అంగన్వాడీ టీచర్లను వేధింపులకు గురి చేస్తున్న అధికారిణి పై చర్యలు తీసుకోవాలని,ప్రాజెక్టు కార్యాలయం టీచర్లకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ పెద్ద పెట్టిన నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలకు నేరుగా స్టేషనరీ ని సరఫరా చేయాలని,టీఏ,డిఏ లు, చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ ( సిఐటియు ) కామేపల్లి ప్రాజెక్ట్ కమిటీకి చెందిన దుగ్గి పాపారాణి, ఎస్.నాగమణి, ఎల్.సుజాత, వి.సరిత, జై.కౌసల్య,కే లక్ష్మీమణి,ఎల్.ప్రమీల, కె. పద్మ, టి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనాన్ని పెంపొందిద్దాం

### - ప్రగతి పథంలో పయనిద్దాం

### - కామేపల్లి ఎస్సై బి.సాయి కుమార్



**కామేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించి ప్రగతి పథంలో పయనించాలని ఎస్సై బి.సాయికుమార్ పిలుపునిచ్చారు.నాసా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశా ల ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకులతో కలసి సోమవారం మొక్కలు నాటారు.నాటిన మొక్కలకు నీళ్లు పోసి రక్షణ కవచాలు ఏర్పాటు చేశారు.అనంతరం ఎస్ఐ సాయికుమార్ మాట్లా డుతూ మానవాళి మనుగడకు మొక్కలే మూలాధారం అన్నారు.మొక్కలను సంరక్షించి భావితరాల వారికి ఉజ్వల భవిష్యత్తు ఇద్దామన్నారు. కాలుష్య మహమ్మారిని తరిమేద్దామని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. విద్యాసాగర్,ఎన్ సి సి ప్రోగ్రాం ఆఫీసర్ కే.వినోద్ బాబు, పోలీస్ శాఖకు చెందిన అంజి, అధ్యాపకులు ఎం.సతీష్, పి. వెంకట్ నారాయణ, జి.నరేష్, రేవతి లక్ష్మి,డి.శ్రీనివాస్, కృష్ణమూర్తి, షేక్ అక్బర్ పాషా, ప్రసాద్,గౌస్య బేగం తదితరులు పాల్గొన్నారు.